లింగంపేట డీటీగా రాందాస్

లింగంపేట, మార్చి20 (ఆంధ్రజ్యోతి) : లింగంపేట డిప్యూటీ తహసీల్దార్‌గా రాందాస్ బదిలీపై వచ్చారు. ఆయనస్థానంలో ఇప్పటివరకు విధులు నిర్వహిస్తున్న సంగమేశ్వర్‌ను బాన్సువాడకు బదిలీచేశారు. ఎల్లారెడ్డి ఆర్డీవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న రాందాస్‌ను లింగంపేటకు బదిలీ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీచేశారు. జిల్లాలో ఒకేసారి తహసీల్దార్‌లను డిప్యూటీ తహసీల్దార్‌లను బదిలీచేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు ఇవ్వడంతో బదిలీలు జరిగినట్టు జిల్లా ప్రజలు అనుకుంటున్నారు.



మత్తులో యువత!



గంజాయి మత్తులో ఓ యువకుడిని కొడుతున్న మరో ఇద్దరు యువకులు (ఫైల్)

- జిల్లాలో గంజాయి, డ్రగ్స్‌కు బానిసలుగా యువత
- మైనర్లను మత్తులో ముంచుతున్న గంజాయి స్మగ్లర్‌లు
- ప్రమాదంలో పెట్రోలింగ్‌లో ఉన్న ఓ కానిస్టేబుల్ మృతి
- నిఘా పెట్టిన ఆగని దందా
- గంజాయి, డ్రగ్స్‌ను యంత్రించడంలో విఫలమవుతున్న యంత్రాంగం
- జిల్లాలో గుట్టుగా గంజాయి విక్రయాలు
- అక్రమంగా వైజాగ్, మహారాష్ట్ర నుంచి జిల్లాకు గంజాయి రవాణా
- పోలీసుల తనిఖీల్లో వెలుగు చూస్తున్న గంజాయి సరాఫరా
- ఏడాదికాలంలో 31 గంజాయి కేసులు పట్టుబడ్డవారిలయువతే ఎక్కువ
- మత్తులో దౌర్జన్యాలు, ప్రమాదాలకు కారణమవుతున్న పలువురు
- గాంధారిలో మద్యం,గంజాయి మత్తులో యువకుడి కారు బీభత్సం

కామారెడ్డి, మార్చి20 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో గంజాయి భూతం జడలు విప్పుతోంది. కొందరు యువకులు, విద్యార్థులు మద్యంతోపాటు గంజాయి ఇతర డ్రగ్స్ మత్తులోజోగుతున్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాలవైపు సాగుతూ చదువుపై దృష్టిని సారించాల్సిన యువకులు, విద్యార్థులు పక్కదారి పడుతూ వారి జీవితాలను చేజేతులారా నాశనం చేసుకుంటున్నారు. గంజాయి తాగడాన్ని సరదాగా అలవాటుచేసుకుని మత్తులో కురుకుపోతున్నారు. గంజాయి సేవిస్తూ పలు నేరాలకు పాల్పడుతున్నారు. మత్తుపదార్థాలకు డబ్బులు లేక దొంగతనాలు, ఇతర నేరాలకు పాల్పడుతున్నారు. కొందరు తక్కువ సమయంలో డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో గంజాయి స్మగ్లర్లుగా సైతం మారుతున్నారు. గంజాయి దందాలోని స్మగ్లర్లు కొత్త పుంతలు తొక్కుతున్నారు. గతంలో గంజాయిని పోడిగా విక్రయించి దందా కొనసాగించేవారు. అయితేఈ దందాపై నిఘాపెట్టడంతో స్మగ్లర్లు కొత్తదారులు ఎంచుకుని నూనెరూపంలో విక్రయిస్తూ కొత్తదందాకు తెరలేపారు. అదేవిధంగా లాలిపప్‌లాంటి గంజాయి చాక్లెట్‌లను తయారుచేస్తున్నారు. అయితే స్మగ్లర్లు యువత,మైనర్లనే టార్గెట్‌గా చేసుకుని గంజాయి దందా నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. కామారెడ్డితోపాటు గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి వినియోగం బాగానే పెరిగినట్లు తెలుస్తోంది. దీనికి నిదర్శనం గాంధారి మండలకేంద్రంలో గురువారం తెల్లవారుజామున మద్యం, గంజాయి మత్తులో ఉన్న ఓ యువకుడు కారుతో నానా బీభత్సం సృష్టించాడు. ఏకంగా పెట్రోలింగ్‌చేపడుతున్న ఇద్దరు కానిస్టేబుళ్లపైకి కారును దూసుకువెళ్లి ఓ కానిస్టేబుల్ మృతికి కారకుడయ్యాడు. గతంలో కామారెడ్డి పట్టణకేంద్రంలో గంజాయి మత్తులో ఉన్న కొందరు యువకులు మరో యువకుడిపై విచక్షణ రహితంగా దాడిచేయడంతో చికిత్సపొందుతూ మృతిచెందాడు. ఎక్సైజ్, పోలీసుశాఖలు గంజాయిపై నిఘాపెట్టి తనిఖీలు చేస్తున్న గంజాయి దందా మాత్రం ఆగడం లేదు.

• జిల్లాలో యథేచ్ఛగా గంజాయి విక్రయాలు

జిల్లా కేంద్రంతో పాటు వివిధ ప్రాంతాలు యువతను టార్గెట్ చేసుకుని మత్తుకోసం గంజాయి అంటగడుతున్నారు.చిన్నచిన్న పోట్లాల రూపంలో అమ్ముతున్నారు. అప్పుడప్పుడు గంజాయి అమ్మకాల విషయం తెలిసి పోలీసులు దాడులుచేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని పలు అడ్డాలతో పాటు జాతీయ రహదారి వెంట కొన్ని అడ్డాలు ఏర్పాటుచేసుకుని విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. గాంధారిలో ఓ ఫంక్షన్ హాల్, మరో రైస్‌మిల్‌లో అడ్డలుగా మార్చుకుని స్థానికంగా ఉండే కొందరు యువకులు గంజాయి దందా చేపట్టడమే కాకుండా జోరుగా సేవిస్తు పలు దాడులు చేయడమే కాకుండా ప్రమాదాలకు కారణమవుతున్నారు. గాంధారి మండల కేంద్రంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదఘటనలో కానిస్టేబుల్ రవి మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదానికి కారకుడైన గాంధారికి చెందిన సందీప్ మద్యం, గంజాయి మత్తులో ఉన్నట్లు పోలీసులు ప్రాథమిక విచారణలో తెలింది. సదరు యువకుడు నాలుగు నెలలక్రితం మద్యం,గంజాయి మత్తులో బైక్ నడుపుతూ డివైడర్‌కు ఢీకొనగా బైక్ వెనకన ఉన్న మరో యువకుడు (తరువాయి 8వ పేజీలో..)



గతంలో గాంధారిలో అంతర్‌పంటగా పెంచిన గంజాయిని పట్టుకున్న పోలీసులు (ఫైల్)

గాంధారిలో కారు బీభత్సం

- పెట్రోలింగ్ నిర్వహిస్తున్న ఇద్దరు కానిస్టేబుళ్లపైకి దూసుకువచ్చిన కారు
- ప్రమాదంలో కానిస్టేబుల్ రవి అక్కడికక్కడే మృతి
- మరో కానిస్టేబుల్ సుభాష్‌కు తీవ్రగాయాలు
- మత్తులో యువకుడు అతివేగంగా నడపడమే ప్రమాదానికి కారణం



కారు ఢీకొనడంతో మృతిచెందిన కానిస్టేబుల్ రవి



బీభత్సం సృష్టించిన కారు

గాంధారి, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): మద్యం, గంజాయి మత్తులో ఉన్న ఓ యువకుడు కారుతో నానా బీభత్సం సృష్టించాడు. మత్తులో విచక్షణ కోల్పోయి అతివేగంగా కారునడిపి ఏకంగా పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులపైకి దూసుకెళ్లాడు. ఈ ప్రమాదంలో కానిస్టేబుల్ రవి (38) అక్కడికక్కడే మృతిచెందగా.. మరో కానిస్టేబుల్ తీవ్రగాయాల పాలైన ఘటన కామారెడ్డి జిల్లా గాంధారిలో గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. గాంధారి పోలీసుస్టేషన్‌లో కానిస్టేబుళ్లుగా తాడ్వాయి మండలం దేమికలాన్ గ్రామానికి చెందిన రవి, సుభాష్‌లు విధులు నిర్వర్తిస్తున్నారు. గురువారం తెల్లవారుజామున పెట్రోలింగ్ నిర్వహిస్తూ బస్టాండ్ సమీపంలోని హనుమాన్ టిఫిన్ సెంటర్ వద్ద తమ బైక్‌ను ఆపుకొని నిల్చున్నారు. అదే సమయంలో కామారెడ్డివైపు నుంచి అతివేగంగా వచ్చిన ఓ కారు ఇద్దరు కానిస్టేబుళ్లపైకి దూసుకెళ్లి ఢీకొట్టింది. ఘటనలో రవి అక్కడికక్కడే మృతిచెందగా, (తరువాయి 8వ పేజీలో..)

ఇంటర్వ్యూ
Interview

ధాన్యం కొనుగోళ్లకు
ప్రణాళిక రూపొందించాం

- త్వరలోనే రైస్‌మిల్లులకు ధాన్యం కేటాయింపులు
- 5.63లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోళ్ల లక్ష్యం
- ఇందుకు 424 కేంద్రాలను ఏర్పాటుచేయనున్నాం
- కొత్త రేషన్‌కార్డుల కోసం లబ్ధిదారుల పరిశీలన
- ఆంధ్రజ్యోతితో డీఎస్‌ఓ మల్లిఖార్జున్



కామారెడ్డి, మార్చి20 (ఆంధ్రజ్యోతి): యాసంగి ధాన్యం కొనుగోళ్ల కోసం ప్రణాళిక రూపొందించాం. ఈ సీజన్‌లో 5.63 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా వేశాం. కొనుగోలు చేసినధాన్యాన్ని ఆయా రైస్‌మిల్లులకు త్వరలోనే కేటాయింపులు చేపడుతాం. కొనుగోళ్ల కోసం 424 కేంద్రాలను ఏర్పాటు చేయనున్నాం. ప్రభుత్వఆదేశాల మేరకు కొత్త రేషన్‌కార్డుల లబ్ధిదారుల ఎంపిక కోసం దరఖాస్తుల పరిశీలన క్షేత్రస్థాయిలో కొనసాగుతోంది. గత సంవత్సరం యాసంగి, వానకాలం సీజన్‌కు సంబంధించి సీఎంఆర్ రైస్‌ను రైస్ మిల్లర్లు తిరిగి ఇవ్వాల్సి ఉందని గురువారం 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూలో డీఎస్‌వో మల్లికార్జున్ తెలిపారు.

ఆంధ్రజ్యోతి: యాసంగి ధాన్యం కొనుగోళ్లకు ఎలాంటి ఏర్పాట్లుచేశారు ?

డీఎస్‌ఓ: జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల కోసం ఇప్పటికే ప్రణాళికను రూపొందించాం. జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్ ఆధ్వర్యంలో ఇటీవలే కొనుగోళ్ల కోసం సమీక్షించి ఏర్పాట్లు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఏప్రిల్ మొదటి వారంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుంది.

ఆంధ్రజ్యోతి: ఎన్ని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేస్తున్నారు?

డీఎస్‌ఓ: ఈసీజన్‌లో 424 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నాం. ఇందులోనే ప్రత్యేకంగా 63 సన్నధాన్యం కొనుగోలు చేసేందుకు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. ఇందులో ప్రాథమిక సహకార సంఘాల ఆధ్వర్యంలో 397, ఐకేపీల ఆధ్వర్యంలో 27 కేంద్రాలను ఏర్పాటు చేయనున్నాం.

ఆంధ్రజ్యోతి: ధాన్యం కొనుగోళ్ల లక్ష్యం ఎంత?

డీఎస్‌ఓ: ఈ యాసంగి సీజన్‌లో జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ డివిజన్‌ల పరిధిలో 5,63,316 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలుచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇందులో 4,49,347 మెట్రిక్ టన్నుల దొడ్డు వరిధాన్యం, 1,13,969 మెట్రిక్ టన్నుల సన్నవరిధాన్యం కొనుగోలు చేయనున్నాం. మద్దతు ధర ఏ గ్రేడ్‌కు రూ.2320,బీ గ్రేడ్‌కు రూ.2300లు ప్రభుత్వం నిర్ణయించిన ధరకే కొనుగోలు చేస్తాం.

ఆంధ్రజ్యోతి: కేంద్రాల వద్ద ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు?

డీఎస్‌ఓ: ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించనున్నాం. కొనుగోళ్ల కోసం 1.40 లక్షల గన్నీ బ్యాగులు అవసరం కానున్నాయి.. తేమశాతం కొలిచే యంత్రాలు, పొల్లు, తాళ్లు క్లీనర్ యంత్రాలు, టార్పలిన్‌లను, మంచినీటి సౌకర్యాలను కల్పిస్తాం

ఆంధ్రజ్యోతి: కొత్త రేషన్‌కార్డులు ఎప్పుడు జారీ చేయనున్నారు?

డీఎస్‌ఓ: ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే కొత్త రేషన్ కార్డుల కోసం, ఉన్న రేషన్‌కార్డుల్లో పేర్లు లేనివారి కోసం దరఖాస్తులు తీసుకున్నాం. 14,979 మంది కొత్త రేషన్ కార్డులకు అర్హులుగా గుర్తించగా 60 వేలకు పైగా రేషన్‌కార్డుల్లో పేర్ల నమోదుకు వచ్చిన దరఖాస్తులను రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్‌కు పంపడం జరిగింది. వీటిపై క్షేత్రస్థాయిలో విచారణ జరపాలని ఆదేశాలు వచ్చాయి. విచారణ పూర్తయిన తర్వాత అర్హులైన వారిని గుర్తించి ప్రభుత్వ ఆదేశాల మేరకు లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను అందిస్తాం.

ఆంధ్రజ్యోతి: జిల్లాలో ఎన్ని రేషన్ షాపులు ఉన్నాయి.. ప్రతినెల ఎంత బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారు?

డీఎస్‌ఓ: జిల్లాలో 578 రేషన్ దుకాణాలు ఉన్నాయి. వీటి పరిధిలో 2,53,655 రేషన్‌కార్డులు ఉన్నాయి. ఇందుకు గాను 5442.525 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: రైస్‌మిల్లర్లు ఎంతమేర సీఎంఆర్ రైస్ ఇవ్వాల్సి ఉంది?

డీఎస్‌ఓ: 2023-24 సంవత్సరానికి సంబంధించి యాసంగి, వానకాలం సీజన్‌ల సీఎంఆర్ రైస్ ఆయా మిల్లర్లు ఇవ్వాల్సి ఉంది. యాసంగికి సంబంధించి 2,16,359 మెట్రిక్ టన్నుల ఇవ్వాల్సి ఉండగా ఇప్పటివరకు 1,45,085 మెట్రిక్ టన్నులు ఇచ్చారు. 70,868 మెట్రిక్‌టన్నుల సీఎంఆర్ ఇవ్వాల్సి ఉంది. వానకాలంకు సంబంధించి 2,87,721 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ ఇవ్వాల్సి ఉండగా ఇప్పటివరకు 41,071 మెట్రిక్ టన్నులు ఇచ్చారు. 2,47,040 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ మిల్లర్లు ఇవ్వాల్సి ఉంది.



వేధిస్తున్న సర్వేయర్ల కొరత

- పల్లెల్లో గట్టు పంచాయితీలు
- పరిష్కారానికి నోచుకోని భూ సమస్యలు
- ఇబ్బందులు పడుతున్న భూ యజమానులు
- దరఖాస్తుదారులకు నెలల తరబడి ఎదురు చూపులే..
- భూమి ధరలు పెరగడమే కారణం

...... వివరాలు 7లో

తాగునీటి సమస్యలు ఎక్కడా ఉండొద్దు

- ఆ దిశగా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలి
- కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి

కామారెడ్డిటౌన్, మార్చి20 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఎక్కడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లుచేయాలని కలెక్టర్ ఆశీష్‌సాంగ్వాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డితో కలిసి నియోజకవర్గంలోని అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని 48 గ్రామాల్లో రూ.53.36 లక్షల నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ నిధులతో ఆయా గ్రామాలలో పనులుచేపట్టి యుద్ధ ప్రాతిపదికన పనులుపూర్తిచేసి తాగునీటి సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో ఇప్పటికే ఐదు కొత్త ట్యాంకర్లు కొనుగోలు చేస్తున్నామని, పాతవి 3 ట్యాంకర్లతో నీటిని సరాఫరా చేస్తున్నట్లు తెలిపారు. అవసరమైతే మరో 4 ట్యాంకర్లు కొనుగోలుచేస్తామని తెలిపారు. గ్రామాల్లో ఏమైన సమస్యలు వస్తే గ్రామపంచాయతీ నిధుల నుండి పనులు చేపట్టాలని, అవసరమైతే ఇతర నిధులు సమకురుస్తామని తెలిపారు. ఇకముందు త్రాగునీటి ఇబ్బందులు ఏర్పడినవి అవసరమైన పనులకు ప్రతిపాదనలు చేయాలని తెలిపారు. నిజామాబాద్ నుంచి కామారెడ్డి వరకు డీఐ కొత్త పైప్‌లైన్ వేగవతం చేయాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు నీళ్ల సమస్యల కోసం రోడ్డెకక్కుండా చూడాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులపై ఉందని, క్షేత్రస్థాయిలో పర్యటించి ముందస్తు ప్రణాళికలతో నీటి సరాఫరా అయ్యేవిధంగా చూడాలని తెలిపారు. స్థానిక, ఉన్నతాధికారులకు సమాచారం అందించి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. అవసరమైన ప్రతిపాదనలు స్థానిక అవసరాలను బట్టి స్పష్టం ఒకే ఫార్మాట్‌లో సిద్ధం చేయాలని తెలిపారు. వచ్చే జూన్ వరకు నీటి సమస్యలు రాకుండా చూడాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులకు ప్రతీ నీటి వసతులపై అవగాహన ఉండాలని తెలిపారు. అంతిమంగా ప్రజలకు అవసరమయ్యే తాగునీటి సమస్యలు రాకుండా చూడాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, మిషన్‌భగీరథ ఈఈ రమేష్, డీపీఓ మురళి, మున్సిపల్ కమిషనర్ రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

అలంకార ప్రాయంగా డంపింగ్ యార్డు

7

ఉపాధి కోసం.. రాష్ట్రాలు దాటి

- రాజస్థాన్ నుంచి జొన్న నూర్పిడి యంత్రాలతో వలస కార్మికులు
- ఐదేళ్లుగా జుక్కల్‌కు..



7



లెండి ప్రాజెక్టు పరిశీలిస్తున్న జుక్కల్ ఎమ్మెల్యే, అధికారులు (ఫైల్)

లెండి పనులకు రూ.42.5 కోట్లు

- రాష్ట్ర బడ్జెట్ నుంచి నిధుల కేటాయింపు
- ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు

మద్నూర్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): అంతర్రాష్ట్ర లెండి ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయించినట్లు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు వెల్లడించారు. లెండి ప్రాజెక్టు పనులకుగాను ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.42.5 కోట్లు కేటాయించిందనీ తెలిపారు. దశాబ్దాలుగా నత్తనడకన సాగుతున్న లెండి ప్రాజెక్టు పనులను గత ఏడాది నియోజకవర్గ నాయకులు, అధికారులతో కలిసి లెండి ప్రాజెక్టు పర్యటనకు వెళ్లి నిపుణులైన ఇరిగేషన్ అధికారులతో ప్రాజెక్టును పరిశీలించి సాధ్యాసాధ్యాలపై వచ్చిన తర్వాత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని వివరించారు. అందులో భాగంగానే రాష్ట్రప్రభుత్వం బడ్జెట్లోనిధులు కేటాయించటంపై హర్షం వ్యక్తంచేశారు. ఈ ప్రాజెక్టు పూర్తిఅయితే జుక్కల్, బిచ్కుంద, మద్నూర్ మండలాలలో దాదాపు 25వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని, బీడు భూములు సస్యశ్యామలం అవుతాయని పేర్కొన్నారు. ప్రత్యేకంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని పలు మార్లు కలిసి ప్రాజెక్టు పూర్తి చేయడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత లెండి ప్రాజెక్టు విషయమై మహారాష్ట్ర ప్రభుత్వంలోని మంత్రులను కలిసి అధికారులతో సమీక్షా సమావేశాలు జరిపి అంతరాష్ట్ర జల సమస్యను పరిష్కరించడానికి కృషి చేయడానికి తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హామీ ఇచ్చిందని, దీన్ని అమలులో భాగంగా లెండి ప్రాజెక్టు పనుల కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించిందని, ఇక ప్రాజెక్టు పనులు వేగవంతం కానున్నాయని పేర్కొన్నారు.

నేటి నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం

కమ్మర్‌పల్లి, మార్చి 20: (ఆంధ్రజ్యోతి) శుక్రవారం నుంచి ప్రారంభం అవుతున్న పదోతరగత పరీక్షల నిర్వహణ నిమిత్తం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నేటి నుంచి ఏప్రిల్ 3 వరకు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని మండల విద్యాధికారి ఆంధ్రయ్య తెలిపారు. మండలంలోని నాలుగు పరీక్ష కేంద్రాలలో 8 ప్రభుత్వ, కస్తూర్బా, మండల కేంద్రంలోని శ్రీవిద్యాసాయి, మిసిమి, విజ్ఞాన జ్యోతి, ఉషోదయ ప్రైవేటు పాఠశాలకు చెందిన 125 మంది, ఈ విద్యాసంవత్సరం పదోతరగతి అప్‌గ్రేడ్ అయిన అమీర్‌గర్ పాఠశాలకు చెందిన 14 మంది (చౌట్‌పల్లి సెంటర్‌గా) మొత్తం కలిపి 446 మంది విద్యార్థులు పదోరగతి పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. కాగా కోనాసమందర్ సెంటర్‌గా భీమ్‌గల్ మండలం మెండోరా పాఠశాలకు చెందిన 55 మంది విద్యార్థులు, పరీక్షలు రాయనున్నారు. విద్యార్థుల సౌకర్యార్థం పరీక్ష కేంద్రాలవద్ద అన్ని ఏర్పాట్లు చేశామన్నా రు. పరీక్షల నిర్వహణ నిమిత్తం 30 మంది సిబ్బంది నియమింపబడినట్లు తెలిపారు. మండలంలోని ప్రతీ పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. మండల వ్యాప్తంగా పరీక్షలకు హాజరయ్యో విద్యార్థులకు ఇదివరకే హాల్ టికెట్లు అందజేశామన్నారు. కాగా గురువారం పరీక్ష కేంద్రాలను ఎంఈవో ఆంధ్రయ్య సందర్శించి ఏర్పాట్లును పరిశీలించారు. శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న పదోతరగతి పరీక్ష నిమిత్తం పరీక్షకేంద్రాలలో గురువారం హాల్ టికెట్ల నెంబర్లు వేసే కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థులు అరగంట ముందుగానే పరీక్ష కేంద్రాలవద్దకు చేరుకోవాలని ఎంఈవో సూచించారు. ఇదిలా ఉండగా పదోతరగతి పరీక్షల పారంభం నుంచి చివరి పరీక్ష ఏప్రిల్ 3 వరకు ప్రతీ పరీక్ష కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలులో ఉంటుందని కమ్మర్‌పల్లి ఎస్సై అనిల్‌రెడ్డి తెలిపారు.

ముప్కాల్: శుక్రవారం నుంచి ప్రారంభం అవుతున్న పదో తరగతి పరీక్షల నిర్వహణ కోసం అన్నిఏర్పాట్లు చేసినట్లు బాల్కొండ, ముప్కాల్ ఎంఈవోలు బట్టురాజేశ్వర్, రవికుమార్‌లు శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు. నేటి నుంచి ఏప్రిల్4వతేదీ వరకు ఉదయం 9.30నుంచి12.30 గంటలవరకు జరుగుతాయన్నారు. బాల్కొండ మండలంలో మూడు పరీక్ష కేంద్రాల్లో 564 విద్యార్థులు, ముప్కాల్ మండలంలో రెండు పరీక్షకేంద్రాలలో 166 విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని వారు తెలిపారు.పరీక్షకేంద్రాల వద్ద144సెక్షన్ అమలులో ఉంటుందని, పరీక్ష నిర్వహణ సమయంలో ఆయా సెంటర్‌ల వద్ద ఆరోగ్య శిబిరం, తాగునీటి వసతి, తదితర మౌలికవసతులు ఏర్పాటుచేసినట్టు వారు తెలిపారు.

నవీపేట: పదోతరగతి వార్షిక పరీక్షలు శుక్రవారం నుండి ప్రారంభం కానున్నాయని ఎంఈవో అశోక్ తెలిపారు. మండలంలో ఐదు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ బాలుర పాఠశాలలో 150మంది, టీఎస్ మోడల్ పాఠశాల ఏ సెంటర్‌లో 150 మంది, బీ సెంటర్‌లో 153మంది, జడ్పీహెచ్‌ఎస్ జన్నేపల్లిలో 103మంది, ఎంపీపీఎస్ నాళేశ్వర్ పరీక్ష కేంద్రంలో 70మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని ఆయన పేర్కొన్నారు. ఉదయం 9:30గంటల నుంచి మధ్యాహ్నం 12:30గంటల వరకు పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని ఆయన వివరించారు. పరీక్ష కేంద్రాలలో ఎటువంటి మాస్ కాపీయింగ్ జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాటు చేయడం జరిగిందని ఎంఈవో వివరించారు.



కమ్మర్‌పల్లిలో హాల్‌టికెట్ నెంబర్లు వేస్తున్న పరీక్షల నిర్వహణ అధికారులు

కోటగిరి: పదోతరగతి పరీక్షలు శుక్రవారం నుంచి పకడ్బందిగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కోటగిరి ఎంఈవో శ్రీనివాస్ రావు తెలిపారు. కోటగిరి జిల్లా పరిషత్ పాఠశాలలో రెండు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఏ సెంటర్‌లో 170మంది, బీ సెంటర్‌లో 152మంది విద్యార్థులు పరీక్షకు హజరుకానున్నారని ఆయన తెలిపారు. పరీక్ష కేద్రంలో విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పించామన్నారు. విద్యార్థులు వెరు ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్ష కేంద్రానికి తీసుకురావద్దని సూచించామన్నారు. పరీక్ష కేంద్రానికి నిర్ణీత సమయానికి చేరుకోవాలని ఆయన సూచించారు.

● పొతంగల్‌లో..

పొతంగల్ జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం నుంచి ప్రారంభమయ్యే 10వ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పొతంగల్ ఎంఈవో శంకర్ తెలిపారు. పొతంగల్ మండల పరిధిలోని ఆరు జిల్లా పరిషత్ పాఠశాల, ఓ ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 181మంది విద్యార్థులు పరీక్షలకు హజరుకానున్నారని ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పించామన్నారు. పరీక్ష కేంద్రం పరిసరాల్లో 144సెక్షన్ అమలు చేసినట్లు ఆయన తెలిపారు.

సిరికొండ: ఈ నెల 21 నుండి జరుగబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షలను పగడ్బందిగా నిర్వహిస్తామని మండల విద్యాశాఖ అధికారి పీ. రాములు తెలిపారు. సిరికొండ మండలంలో పెద్దవాల్గోట్, సిరికొండలో రెండు, కొండపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన నాలుగు పరీక్ష కేంద్రాల్లో 581 మంది విద్యార్థులు పరీక్షలు రాయడానికి సిద్దమయ్యారని ఎంఈవో చెప్పారు.ఇందులో 285 బాలురు,296 మంది బాలికలు పరీక్షలు రాయబోతున్నారనిఎంఈవో చెప్పారు. నాలుగు కేంద్రాలకు గాను నలుగురు చీఫ్ సూరింటెండెంట్లు, నలుగురు డిపార్టుమెంటల్ అధికారులు,23 మంది ఇన్విజి లేటరల్లను ప్రభుత్వం నియామించిందని ఎంఈవో రాములు చెప్పారు. మాల్ పాక్టీస్ లేకుండా పరీక్షలను నిర్వహిస్తామని ఆయన తెలిపారు. విద్యార్థులు కూడ మాల్ ప్రాక్టీస్ జరుగుతుందనే ఆశలు ఏమాత్రంపెట్టకోకుండా శ్రద్ధగా చదివి బాగా పరీక్షలు రాయాలని ఆయన కోరారు.ఇప్పటికే ఉపాద్యాయులు విద్యార్థులనే పరీక్షలకు సిద్దం చేశారని ఆయన చెప్పారు.

మోర్తాడ్: మండలంలోని 348మంది విద్యార్థిని విద్యార్థినిలు శుక్రవారం నుంచి జరిగే పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్నారని మండల విద్యాధి కారి తమ్మిరెడ్డి తెలిపారు. అందులో 185బాలురు, 163మంది బాలికలు పరీక్షలు రాస్తారని తెలిపారు. మోర్తాడ్‌లోని బాలికల ఉన్నత పాఠశాలలో 152మంది, ప్రభుత్వ బాలుర పాఠశాలలో 152మంది, పాలెం పాఠశాలలో 46మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారని తెలిపారు. పరీక్షలు రాసే విద్యార్థులకు పరీక్ష కేంద్రాలను పరిశీలించి అన్ని సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని, విద్యార్థులు ఏటువంటి ఆందోళనకు గురికాకుండా పరీక్షలు రాయాలని ఎంఈవో కోరారు.

● పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

జక్రాన్‌పల్లి: మండలంలో శుక్రవారం నుంచి జరగ నున్న పదవ తరగతి పరీక్షల నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. జక్రాన్‌పల్లి, పడకల, అర్గుల్, తొర్లికొండ పరీక్ష కేంద్రాల్లో 478మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని ఎంఈవో శ్రీనివాస్ తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద అన్ని ఏర్పాటుల చేశామన్నారు.

● పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

వేల్పూర్: శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలకు వేల్పూర్ మండలంలోని ఐదు పరీక్ష కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్టు ఎంఈవో రేణుక తెలిపారు. ఆయా కేంద్రాలలో పరీక్షలు రాసే విద్యార్థులకు తాగునీరు, ఆరోగ్య సిబ్బంది ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి అరగంట ముందు చేరుకోవాలని అన్నారు. వేల్పూర్ పరీక్ష కేంద్రంలో 134మంది, పడిగెలలో 66మంది, అంక్సాపూర్‌లో 85మంది, పచ్చలనడ్కుడ 166మంది, రామన్నపేట్‌లో 56మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకున్నారు.

వరిసాగులో వర్ని ఆదర్శం

● రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి



వర్నిలో మాట్లాడుతున్న పోచారం శ్రీనివాస్‌రెడ్డి

వర్ని,మార్చి20(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో వరిపంట సాగులో వర్ని మండలం ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర వ్యవసాయ ప్రభుత్వ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం పాత వర్ని గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. నియోజకవర్గంలో నిజాంసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు కింద 92వేల ఎకరాలలో రైతులు గంగాకావేరి సన్న రకం పంటను సాగు చేశారని చెప్పారు. నాన్ కమాండ్ ఏరియా, గుట్ట ప్రాంతాల్లోనూ వరిసాగు చేశారని పేర్కొన్నారు. 25నుంచి 28వరకు సాగునీటి ఇబ్బంది ఉంటుందని గుర్తు చేశారు. అందుకు 2వేల క్యూసెక్కుల నీటి అవసరం అని తెలిపారు. అయినప్పటికీ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి గంగాకావేరి వరి రకం సాగుకు బోనస్ ఇప్పించే ప్రయత్నం చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. నిజాంసాగర్ చరిత్రలో కష్టకాలంలోనూ సింగూరు ప్రాజెక్టు ద్వారా ఎనిమిది టీఎంసీల నీటిని తీసుకుని పంటలు ఎండకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు. 1994నుంచి ఇప్పటి వరకు చైతన్య వంతులైన వర్ని రైతుల సలహాలు తీసుకుని ఏనాడు పంటలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు చెప్పారు. నవంబర్, జూన్ మాసాల్లో పంట సాగు చేస్తే వడగళ్ల బారిన పడకుండా మంచి దిగుబడులు వస్తాయని సూచించారు. రైతుల కష్టానికి ఫలితం దక్కేందుకు కలెక్టర్, జిల్లా పౌర సరఫరాల అధికారితో ఎప్పటికప్పుడు మాట్లాడుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విండో ప్రెసిడెంట్ నామాల సాయిబాబా, కార్యదర్శి గంగాధర్, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

నూతన గ్రంథాలయాన్ని పరిశీలించిన చైర్మన్



భీమ్‌గల్‌లో గ్రంథాలయాన్ని పరిశీలించిన జిల్లా చైర్మన్ అంతిరెడ్డి

భీమ్‌గల్, మార్చి20(ఆంధ్రజ్యోతి):పట్టణ కేంద్రంలోని కుమ్మరి గల్లీలో నూతనంగా నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని జిల్లాచైర్మన్ అంతిరెడ్డిరాజారెడ్డి పరిశీలించారు. గ్రంథాలయంలో నిర్వహించే విభాగాల గదులను పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు.అలాగే ప్రస్తుతం అద్దె భవనంలో కొనసాగుతున్నశాఖ గ్రంథాయాన్ని తనిఖీ చేసిలైబ్రరికి వచ్చేపాఠకుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.చైర్మన్‌వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు స్వామి,పట్టణ అధ్యక్షుడు నర్సయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు అనంత్‌రావు, నాయకులు మల్లెల లక్ష్మణ్, తోట సతీష్, తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: డిచ్‌పల్లి మండల శాఖ గ్రంథాలయాన్ని గురువారం నిజామాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతరెడ్డి రాజరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రంథాలయ నిర్వాహణ పరిశీలించి అసంపూర్తిగా ఉన్న టాయిలెట్ పనులు పూర్తి చేయించి పాఠకులకు అందుబాటులోకి తీసుకురావాలని సిబ్బందిని ఆదేశించారు. గ్రామ పంచాయతీ సహకారంతో గ్రంథాలయంలో నీటి సౌకర్యం కల్పించి, టాయిలెట్ ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని అన్నారు. గ్రంథాలయ నిర్వాహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

నేడు నందిపేటలో తైబజార్ వేలం

నందిపేట, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో 2025-26 సంవత్సరానికి గాను శుక్రవారం తైబజార్ వేలం నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి మహిందర్ తెలిపారు.తైబజార్ (వారంసంత)కు రు.50వేలు, రోజు వారి సంతకు రు.30వేలు డిపాజిట్ చెల్లించాలని పేర్కొన్నారు. వేలం పాటలో పాల్గొనే వారు పంచాయతీకి ఎటువంటి బకాయి ఉండకూడదని,ఒకవేళ వేలం పాట వాయిదా పడితే మొదటి రోజు వేలం లో పాల్గొన్న వారే మరుసటి రోజు వేలంలో పాల్గొంటారని, ఇ తరు లకు అవకాశం లేదని అధికారులు పేర్కొన్నారు. ఉదయం 10.00 గంటల లోపు డిపాజిట్లు చెల్లించాలని, రూ. 2లక్షలు విలువ గల సాల్వెన్సీ సర్టిఫికెట్ సమర్పించాలని పంచాయతీ కార్యదర్శిమహిందర్ కోరారు.

రూ.7లక్షల 65వేలకు తైబజారును దక్కించుకున్న అమ్జద్

ఎడపల్లి, మార్చి20(ఆంధ్రజ్యోతి): ఎడపల్లి మండల కేంద్రంలో ప్రతీ మంగళవారం జరిగే వారాంతపు సంతకు గురువారం పంచాయతీ అధికారులు తైబజార్ వేలంపాటను నిర్వహించారు. ఈ వేలంపాటలో ఏడుగురు సభ్యులు పాల్గొనగా రుద్రూరుకు చెందిన అమ్జద్ అనే వ్యక్తి రూ.7 లక్షల 65 వేలకు దక్కించుకున్నట్లు పంచాయతీ కార్యదర్శి నాగరాజు గౌడ్ తెలిపారు. వేలం పాట దక్కించుకున్న వ్యక్తి 01.04.2025 నుంచి 31.03.2026 వరకు నిర్వహణ కాల పరిమితి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో మన్మోహన్ శాస్త్రి, పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

నేడు జన్నేపల్లిలో వారసంత వేలం

నవీపేట,మార్చి20(ఆంధ్రజ్యోతి): మండలంలోని జన్నేపల్లిలో జరిగే వారాంతపు సంతకు సంబంధించి వేలంపాటను శుక్రవారం నిర్వహించడం జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి కవిత తెలిపారు. 2025-26సంవత్సరానికి సంబంధించి స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఉదయం 11గంటలకు ఈ వేలంపాట నిర్వహించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. వారాంతపు సంత వేలంపాటలో పాల్గొనే వారు రూ.20వేల చొప్పున డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని ఆమె కోరారు.

24న తైబజార్ వేలం

ధర్పల్లి, మార్చి 20 (ఆంధ్రజ్యోతి):ధర్పల్లి మండల కేంద్రంలో రోజువారి, వారంతపు సంత తైబజార్ వేలం ఈనెల 24న నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గురువారం తెలిపారు. ఉదయం 10గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో డీఎల్‌పీవో శ్రీనివాస్, ప్రత్యేక అధికారి బాలకిషన్ సమక్షంలో వేలంపాట నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తిగల గ్రామస్తులు తైబజార్ వేలంలో పాల్గొనాలని ఆయన పేర్కొన్నారు.

నడిపల్లి తైబజార్ రూ.13.36లక్షలు



తైబజార్‌ను దక్కించుకున్న జావీద్ కు నియామక పత్రం అందజేస్తున్న డీఎల్పీవో

డిచ్‌పల్లి, మార్చి 20(ఆంధ్రజ్యోతి): మూడు రోజుల పాటు వేలం పాట నిర్వహించి నడిపల్లి తైబజార్ ను 13.36లక్షలకు దక్కించుకున్న జావీద్ కు వేలం పాట నియమక పత్రం డీఎల్పీవో శ్రీనివాస్ అందజేశారు. 3రోజులుగా వేలం పాట నిర్వహించిన 15లక్షల వరకు లక్ష్యానికి చేరుకోకపోవడంతో పంచాయతీ సిబ్బంది పై డీఎల్పీవో అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈవో కిషన్ రావు, రజత్, పార్టీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, రమేశ్ గౌడ్, రాము, పాల్గొన్నారు.

పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి: బోధన్ ఎమ్మెల్యే

బోధన్‌రూరల్,మార్చి20(ఆంధ్రజ్యోతి): కుల, మతాలకు అతీతంగా ప్రజలందరు ఐక్యమత్యంతో పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం బోధన్ పట్టణంలోని ఈవెంట్ ప్లాజా ఫంక్షన్ హాల్‌లో ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైనారిటీ సోదరులకు ఖర్జూర పండ్లు తినిపించి ఉపవాస దీక్షలను విరమించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరు ఐక్యమత్యంతో కలిసి మెలిసి ఉండాలన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఏసీపీ శ్రీనివాస్, తహసీల్దార్ విఠల్, సీఐ వెంకట నారాయణ, టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, పట్టణ అధ్యక్షులు పాషామొయినోద్దీన్, నాగేశ్వర్ రావు, మందర్నా రవి, శరత్ రెడ్డి, ఆదినారాయణ, వై.నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చీల శంకర్, దాము, మైనారిటీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



ఇఫ్తార్ విందులో పాల్గొన్న బోధన్ ఎమ్మెల్యే

● పన్నులు వందశాతం వసూలు అయ్యేలా చూడాలి

బోధన్ పట్టణంలో పన్నులు వందశాతం వసూలు అయ్యేలా చూడాలని, అవసరమైతే పోలీసుల సహకారం తీసుకోవాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం బోధన్ పట్టణంలోని ఇరిగేషన్ గెస్ట్‌హౌస్‌లో సబ్ కలెక్టర్ వికాస్ మహతో కలిసి మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పన్నుల వసూలు, వేసవిలో తాగునీటి సమస్యపై, కల్వర్టులపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 31వ తేదిలోపు వందశాతం పన్నులు వసూలు చేసేలా అధికారులు బృందాలుగా ఏర్పడి పన్నులు వసూలు చేయాలన్నారు. బడా వ్యాపారస్థులు, ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాలు తమ ట్యాక్స్‌లు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. వేసవికాలంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతిరోజు తాగునీటిని అందించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పైపులైన్ లీకేజీలను ముందే అరికట్టి సరి చేసుకోవాలన్నారు. వర్షాకాలం రాక ముందే కల్వర్టు పనులు ప్రారంభించి పూర్తి చేయాలన్నారు. ట్రేడ్ లైసెన్స్‌లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ, సిబ్బంది తదితరులున్నారు.

తల్వేదలో ఇసుక ట్రిప్పులకు వేలం పూర్తి

నందిపేట, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తల్వేదలో అక్రమ ఇసుక డప్పులకు మండల రెవెన్యూ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేలం పాట పూర్తయ్యింది. ఇటీవల గ్రామస్థులు నవీపేట మండలం నాళేశ్వర్, నందిపేట మండలం తల్వేద గ్రామాల మధ్య ఉన్న వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలించి డంప్ చేయడంతో రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు వేర్వేరుగా దాడులు నిర్వహించారు. అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 120 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుకకు గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో బహిరంగ వేలం పాట నిర్వహించారు. గ్రామానికి చెందిన పిప్పెర సాయరెడ్డి అనే వ్యక్తి రూ610కి ఒక ట్రాక్టర్ ట్రిప్పు ఇసుకను వేలం పాట ద్వారా దక్కించుకున్నారు. అయితే అధికారులు పోలీస్ పహరా మధ్య ఇసుక వేలం పాట నిర్వహించడం గమనార్హం.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వసంత్ కుమార్, ఎస్ఐ ఎం చిరం జీవి, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

నిజామాబాద్ కల్చరల్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశం కల్పించడానికి రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఉద్యోగ అవకాశంను అందిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు అజీమ్, శ్రీపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. 30 రోజుల పాటు యువతీ యువకులకు శిక్షణ అందించడం జరుగుతుందని అన్నా రు. శిక్షణలో భాగంగా స్పోకెన్ ఇంగ్లీష్, సాఫ్ట్ స్కిల్, కమ్యూనికేషన్ స్కిల్, ఇంటర్వ్యూ స్కిల్, కంప్యూటర్ స్కిల్, సెక్టార్ రీడింగ్, ఆక్సెస్ టూ ట్రైనింగ్ వంటి అంశాలతో పాటు ఉద్యోగ అవకాశం కల్పించడానికి సంస్థ అవకాశం కల్పిస్తుందని అన్నారు. 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, ఐటిఐ, బీటెక్, బీఫార్మసీ చదివిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాలలోపు యువతీ యువకులు అర్హులని అన్నారు.ప్రతిరోజు ఉదయం 9.30లకు మొదలుకొని సాయంత్రం 5.30ల వరకు తరగతులు ఉంటాయని అన్నారు.

తొర్లికొండ వేంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ సంజీవ్‌గౌడ్

జక్రాన్‌పల్లి, మార్చి20(ఆంధ్రజ్యోతి):మండలంలోని తొర్లికొండ గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా బొజ్జ సంజీవ్‌గౌడ్, ఉపాధ్యక్షునిగా సంకేపల్లి సాయిలు, క్యాషియర్‌గా గట్టు రాజన్న, సెక్రెటరీ చిక్కుల సతీష్‌లు ఎన్నికయ్యారని నూతనంగా ఎన్నికైన ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

ముగిసిన ఇంటర్ పరీక్షలు



నగరంలో పరీక్ష కేంద్రం నుంచి బయటకు వస్తున్న ఇంటర్ విద్యార్థులు

నిజామాబాద్ అర్బన్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు గురువారం ముగిసాయి. ఈనెల 5న ఇంటర్ పరీక్షలు ప్రారంభం కాగా గురువారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం కెమిస్ట్రీ, కామర్స్ పరీక్షలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 57 పరీక్ష కేంద్రాల్లో మొత్తం 15,896 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకావాల్సి ఉండగా 15,458 మంది హాజరుకాగా 438 మంది గైర్హాజరయ్యారు. వొకేషనల్ బ్రిడ్జికోర్సుకు సంబంధించిన పరీక్షలు ఈనెల 25తో ముగియనున్నాయి. జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియెట్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు డీఐఈవో రవికుమార్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 13 మాస్ కాపీయింగ్ కేసులు నమోదు అయ్యాయి. చివరి రోజు పరీక్ష కేంద్రాలను డీఐఈవోతో పాటు హైపవర్ కమిటీ, పరీక్ష నిర్వాహణ కమిటీ సభ్యులు తనిఖీ చేశారు. పరీక్షలు ముగియడంతో విద్యార్థులు కేరింతలతో పరీక్ష కేంద్రం నుంచి బయటకు వచ్చారు. తల్లిదండ్రులు రాగా హాస్టళ్లలో ఉంటున్న విద్యార్థులు ఇళ్లకు వెళ్లారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం కావడంతో రెండు సంవత్సరాల పాటు కలిసి చదువుకున్న విద్యార్థులు ఒకరినొకరు విడిచి ఉండలేక బావోద్వేగాలతో కంటతడి పెట్టడం కనిపించింది. తిరిగి ఎప్పుడు కలుస్తామో అంటూ విద్యార్థులు బాధతో ఇంటిబాట పట్టారు.

● రిలీవ్ చేయని వారిపై చర్యలు

2025 మార్చి ఇంటర్ పరీక్షల మూల్యాంకనం సంస్కృతం సబ్జెక్టుతో ప్రారంభమైందని డీఐఈవో రవికుమార్ తెలిపారు. ఈనెల 22 నుంచి మొదటి స్పెల్, 24 నుంచి రెండవ స్పెల్, 26 నుంచి మూడవ స్పెల్, 28వ తేదీ నుంచి నాల్గో స్పెల్ మూల్యాంకనం ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. ఈనెల 22న ఇంగ్లీష్, తెలుగు, హిందీ, గణితం, సివిక్స్, 24వ తేదీ నుంచి ఫిజిక్స్, ఎకనామిక్స్, 26వ తేదీ నుంచి కెమిస్ట్రీ, కామర్స్, 28వ తేదీ నుంచి హిస్టరీ, బోటనీ, జువాలజీ సబ్జెక్టుల మూల్యాంకనం ప్రారంభమవుతుందని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్, సాంఘిక సంక్షేమ, ఇతర గురుకులాలలో అధ్యాపకుల విధుల ఆర్డర్ కాపీలను కళాశాలల లాగిన్‌లలో ఉంచడం జరిగిందని ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు వెంటనే అధ్యాపకులను రిలీవ్ చేయాలని రిలీవ్ చేయని వారిపై బోర్డునిబంధనల మేరకుశాఖపరమైన చర్యలుఉంటాయని హెచ్చరించారు.

పెర్కిట్: మార్చి 5న ప్రారంభమైన ఇంటర్మీడియేట్ పరీక్షలు గురువారంతో ముగిశాయి. ఇంటర్మీడియేట్ ద్వితీయ సంవత్సరం చివరి పరీక్ష రాసిన విద్యార్థులు ఉల్లాసంగా పరీక్ష కేంద్రాల బయటకు వచ్చి స్నేహితులతో కలిసి కబుర్లు చెబుకుంటూ ఇళ్లలోకి బయలుదేరారు. హాస్టల్‌లో విద్యార్థిని విద్యార్థులు వారి గ్రామాలకు బయలుదేరారు.

జాతీయ సదస్సు బ్రోచర్ ఆవిష్కరణ

డిచ్‌పల్లి, మార్చి 20(ఆంధ్రజ్యోతి): టీయూ కామర్స్ విభాగంలో తెలంగాణ వాణిజ్య విభాగం సంయుక్తంగా నిర్వహిస్తున్న వికాసిత్ భారత్ 2047 ట్రాన్స్‌ఫోర్మెటిక్ రోల్ ఆఫ్ కామర్స్ అనే అంశం పై జాతీయ సదస్సు జూన్ 24న జరగనుందని ఈ సదస్సుకు ఎంతో ప్రాముఖ్యత ఉందని వీసీ యాదగిరి రావు , రిజిస్ట్రార్ యాదగిరి లు అన్నారు. ఈ సదస్సులో పరిశోధన విద్యార్థులకు, విద్యావేత్తలకు పత్రాలు సమర్పించే అవకాశం ఉంటుందని అందుకు సంబంధించిన బ్రోచర్ లలో పొందుపరు స్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రవీణ్ మామిడాల, ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొ.ఘంట చంద్రశేఖర్, సీవోఈ సంపత్ కుమార్, అధ్యాపకులు, శ్రీనివాస్ గంగాధర్ పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

జక్రాన్‌పల్లి, మార్చి20(ఆంధ్రజ్యోతి):ప్రభుత్వం నిరుద్యోగులకు నూతనంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అర్హులైన నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని జామాబాద్ రూరల్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సొప్పరి వినోద్ కోరారు. గురువారం జక్రాన్‌పల్లిలో ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ యువతకు స్వయం ఉపాధి కల్పించేం దుకు ఈ పథకాన్ని సీఎంరేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టి ప్రారంభించారన్నారు. రాష్ట్రంలో ఐదు లక్షల మంది నిరుద్యోగులకు రూ.6వేల కోట్లు రాయితీ రుణాలు మంజూరు చేయనున్నారన్నారు. ఒక్కో లబ్ధిదారుడికి రూ.4లక్షల వరకు రుణం మంజూరు చేయనున్నారు. 60నుంచి 80శాతం రాయితీతో రుణాలు మంజూరు దరఖాస్తులను ప్రభుత్వం స్వీకరిస్తున్నట్టు తెలిపారు.ప్రభుత్వం ఒక ఉద్యోగాలు కల్పిస్తూ రాజీవ్ యువ వికాస్ పథకం కింద రూ.6వేల కోట్లతో రాష్ట్రంలో ఐదు లక్షల మంది యువత నిరుద్యోగు లకు స్వయం ఉపాధి అవకాశం కల్పిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్కకు, నిజామాబాద్‌రూరల్ ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మండల మైనారిటీ అధ్యక్షుడు అక్బర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రూ.లక్ష ఎల్‌వోసీ అందజేత



కుటుంబ సభ్యులకు ఎల్‌వోసీ అందజేస్తున్న ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి

ముప్కాల్, మార్చి20(ఆంధ్రజ్యోతి): ముప్కాల్ మండలానికి చెందిన గడాల చంద్రయ్య క్యాన్సర్ వ్యాధితో నిమ్స్ ఆసుపత్రిలో చేరడంతో స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే రూ.లక్ష 10వేల ఎల్‌వోసీ మంజూరు చేయించి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబ మైన తమకు రూ. లక్ష పదివేలు అందజేయడం పట్ల ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డికి జీవి తాంతం రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు.

నందిపేటలో ఎమ్మెల్యే పుట్టిన రోజు వేడుకలు



నందిపేటలో రోగులకు పండ్లు పంపిణి చేస్తున్న బీజేపీ నాయకులు

నందిపేట, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో గురువారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీ నందికేశ్వర ఆలయంలో అర్చకులచే ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి పేరున ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రిలలోని రోగులకు పండ్లు పంచిపెట్టారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు నోట్ బుక్కులు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పటేల్ల రాజు, మాజీ ఎంపిటీసీ సభ్యులు ఎలిగేటి రాజు, నాయకులు కల్లెం లింగారెడ్డి, నాగ సురేష్, వెల్మల్ మల్లేష్, తారక, భోజన్న, నరేందర్, గంగాధర్ గౌడ్, అబ్బి గంగారెడ్డి, గాండ్ల నర్సా గౌడ్, పేట్ల శ్రీనివాస్, కృష్ణ తదితరులు ఉన్నారు.

వేంపల్లి ఊర చెరువులో మొసలి



చెరువులో ఉన్న మొసలి

ముప్కాల్, మార్చి20 (ఆంధ్రజ్యోతి): మండలం లోని వేంపల్లి ఊరచెరువులో గురువారం మొసలి కనిపించింది. గత మూడు రోజులుగా చేపల కోసం వెళ్లిన మత్స్యకారులకు మొసలి కనిపిం చడంతో గ్రామస్థులకు సమాచారం ఇచ్చారు.ఊరచెరువులో మొసలి ఉండడమేంటని మత్స్యకారుల ప్రచారం కొట్టిపారేశారు. తాజాగా గ్రామస్థులకు కంటపడడంతో మొసలిని వీడియోలు తీసి సోషల్ మీడియాలో వైరల్ చేశారు. ఈ చెరువులో బట్టలు ఉతికే రజకులకు దప్పిక కోసం వచ్చే పశువులను రక్షించేలా అధికారులు స్పందించి మొసలిని బంధించి వేరే ప్రదేశానికి తరలించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

25 శాతం తగ్గింపుతో ఎల్‌ఆర్‌ఎస్ చెల్లించాలి

ఏర్గట్ల,మార్చి 20(ఆంధ్రజ్యోతి): మండల పరిధి గ్రామాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఎల్‌ఆర్‌ఎస్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి ఫీజు చెల్లింపులో 25శాతం తగ్గింపుతో 31లోగా దగ్గరలోని మీసేవ కేంద్రాల్లో చెల్లించి రాయితీ పొందాలని ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీవో శివచరణ్‌లు కోరారు.

టిప్పర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్‌కు వినతి

బోధన్‌రూరల్,మార్చి20(ఆంధ్రజ్యోతి): బోధన్ టిప్పర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం బోధన్ సబ్ కలెక్టర్‌కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిప్పర్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆధికారుల ఆదేశాల మేరకు పర్మిషన్ ఇచ్చిన వాటినే నడుపుతున్నామని, కొందరు వాటిని తారుమారు చేస్తూ తమను బద్నామ్ చేస్తున్నారని అధ్యక్షులు బలరాం మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో టిప్పర్ అసోసియేషన్ నాయకులు బలరాం, పౌల్, చాంద్‌పాషా, బడు, అశోక్, శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరుగురు పేకాట రాయుళ్ల పట్టివేత

● 10వేల నగదు స్వాధీనం

బోధన్‌రూరల్,మార్చి20(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణ శివారులో పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ. 10వేల స్వాధీనం చేసుకున్నట్లు బోధన్ పట్టణ సీఐ వెంకట నారాయణ తెలిపారు. పేకాట నిర్వహించిన, పేకాట ఆడిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఫటా..ఫట్...

రోడ్డుభద్రతపై అవగాహన కల్పిస్తున్నాం

● వివేకానందరెడ్డి, ఎంవీఐ, ఆర్మూర్



ఆంధ్రజ్యోతి: ప్రజలకు రోడ్డు భద్రత, ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్నారా?

ఎంవీఐ: ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంతో చట్టాలను కఠినతరం చేశాం. పాఠశాలలు, కళాశాలల్లో, వాహనాల రిజిస్ట్రేషన్ కోసం వచ్చే వారికి హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించడం, రోడ్డు నియమాలు పాటించడంపై అవగాహన కల్పిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ఆర్మూర్ పరిధిలో మీ టార్గెట్ ఎంత ఉంది?

ఎంవీఐ: ఆర్మూర్ పరిధిలో ఏడాదికి సుమారు రూ.35నుంచి రూ.40లక్షల వరకు టార్గెట్ ఉంది. అధిక లోడ్, వాహనపత్రాలు లేని వారి పట్ల నికచ్చిగా వ్యవహరించి జరిమానాలు విధిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ఎంవీఐ కార్యాలయానికి పక్కా భవనం ఎప్పుడు నిర్మిస్తారు?

ఎంవీఐ: సొంత భవన నిర్మాణానికి అధికారులకు నివేదించాం. ఆర్డీవో ద్వారా కలెక్టర్‌కు అప్రూవల్‌కు పంపించాం. కనీసం ఐదు ఎకరాల స్థలం అవసరమవుతుంది.

ఆంధ్రజ్యోతి: దరఖాస్తుదారులకు లైసెన్స్ కార్డులు వెంటనే అందజేస్తున్నారా?

ఎంవీఐ: పై నుంచి కార్డుల జారీలో జాప్యం జరిగితే తప్ప పెండింగ్ అంటూ ఏవీలేవు. ప్రజలు మధ్యవర్తులను ఆశ్రయించకుండా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. 58రకాల సేవలు అందుబాటులో ఉన్నాయి. డబ్ల్యుడబ్ల్యు డబ్ల్యు. ట్రాన్స్‌పోర్ట్. తెలంగాణ. జీవోవీ. ఇన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

● (ఆర్మూర్‌రూరల్, ఆంధ్రజ్యోతి)

గ్రామాల్లో దోమల నివారణకు అధికారులు చర్యలు చేపట్టేనా!?

● మూలనపడ్డ ఫాగింగ్ యంత్రాలు
● జ్వరాలతో ఆసుపత్రి పాలవుతున్న ప్రజలు



గ్రామ పంచాయతీలో వృథాగా ఉంటున్న ఫాగింగ్ మిషన్

తాడ్వాయి, మార్చి 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాల్లో మురుగునీటి కాలువలు అపరిశుభ్రంగా ఉండడం వల్ల గ్రామాల్లో దోమల బెడద ఎక్కువైందని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు. దోమల నివారణకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టక పోవడంపై ఆయా గ్రామాల ప్రజలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లోని పారిశుధ్యం సరిగా లేక పోవడంతో దోమల బెడద ఎక్కువ గ్రామస్థులు అంటున్నారు. దీనితో మలేరియా, డెంగ్యూ జ్వరాలతో ఆసుపత్రి పాలవుతున్నారు. ప్రతీ గ్రామంలో గ్రామ పంచాయతీకి వేల రూపాయలు వెచ్చించి ఫాగింగ్ యంత్రాలను ప్రభుత్వం కొని ఇచ్చింది, కానీ అధికారులు మాత్రం ఫాగింగ్ యంత్రాలను పంచాయతీ ఆవరణలో మూలన దర్శనమిస్తున్నాయి. ఆయా గ్రామాల కార్యదర్శులు వస్తున్నామా, పోతున్నామా అనే విధంగా ఉందని ఆయా గ్రామాల ప్రజలు అంటున్నారు. గ్రామాల్లో పారిశుధ్యం చేపట్టడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మైనార్టీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది

● టీఎన్‌జీవోస్ ఇఫ్తార్ విందులో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ



షబ్బీర్ అలీకి కర్జూర్ తినిపిస్తున్న అధ్యక్షుడు సుమన్

సుభాష్‌నగర్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తుందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీవోస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైన నేపథ్యంలో నగరంలో టీఎన్‌జీవో ఉద్యోగులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగుల సహకారంతో అధికారంలోకి వచ్చిందన్నారు. రేవంత్‌రెడ్డి అన్ని రంగాల్లో తెలంగాణలో ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. దేశంలో తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా ఆవిర్భవించాలన్నారు. ముస్లింలు ప్రార్థనలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ కేశ వేణు, టీఎన్‌జీవో అధ్యక్ష, కార్యదర్శులు సుమన్, శేఖర్, రెవెన్యూ సంఘం అధ్యక్షుడు రమణరెడ్డి, టీఎన్‌జీవో సహ అధ్యక్షుడు చిట్టి నారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు, పోల శ్రీనివాస్ పాల్గొన్నారు.



జొన్నలు పట్టేందుకు రాజస్థాన్ నుంచి వచ్చిన ట్రాక్టర్



జీవన చిత్రం

జొన్నలను పడుతున్న కూలీలు

ఉపాధి కోసం.. రాష్ట్రాలు దాటి

● రాజస్థాన్ నుంచి నూర్పిడి యంత్రాల రాక
● పొట్ట కూటి కోసం జుక్కల్‌కు వలస
● సీజన్ ముగియగానే తిరుగుపయనం

పెద్దకొడప్‌గల్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): జుక్కల్ నియోజకవర్గం లో రబీ పంట కింద రైతన్నలు సాగుచేసిన జొన్న పంట చేతికి వచ్చింది. గతంలో జొన్న కంకులను కోసిన తర్వాత కంకులను కట్టేలతో కొట్టి జొన్నలను వేరు చేసే వారు. లేదంటే కంకులను కోసి రహదారిపై వాహనాల చక్రాల కింద వేసేవారు. అయితే రానురాను వ్యవసాయ రంగంలో సాంకేతికత పెరగడంతో పనులు చేయడానికి అందుబాటులోకి యంత్రాలు వచ్చాయి. దీంతో రైతన్నలు తమ పనులను సులువుగా చేసుకోవడానికి యంత్రాలను వినియోగిస్తున్నారు. ప్రస్తుతం జుక్కల్ నియోజకవర్గంలోని పెద్ద కొడప్‌గల్, జుక్కల్, బిచ్కుంద, డోంగ్లి, మద్నూర్, పిట్లం మండలాల్లో రబీ పంట కింద వేసిన జొన్న చేతికి వచ్చింది. దీంతో జొన్న కంకులను కోసిన రైతన్నలు వాటి నూర్పిడి కోసం యంత్రాలను ఆశ్రయిస్తున్నారు. యంత్రాలతో జొన్నలను నూర్పిడి చేయడం సులువు కావడంతో పాటు, తక్కువ సమయంలో ఎక్కువ పంటను నూర్పిడి చేయచ్చనే ఉద్దేశ్యంతో రైతన్నలు యంత్రాలను ఆశ్రయిస్తున్నారు. దీంతో రాజస్థాన్ నుంచి వచ్చిన ట్రాక్టర్ జొన్న నూర్పిడీ యంత్రాలను డిమాండ్ ఏర్పడింది. జుక్కల్ నియోజక వర్గంలోని వివిధ మండలాలకు రాజస్థాన్ రాష్ట్రం ఆల్వార్ జిల్లాకు చెందిన సుమారు 50 ట్రాక్టర్లు జొన్న నూర్పిడి పనులు చేయడానికి వలస వచ్చారు.

పొట్ట కూటికోసం వందల కిలోమీటర్ల వలస రాక..

నియోజక వర్గంలో జొన్న నూర్పిడి చేసేందుకు గాను రాజస్థాన్ ఆల్వార్ జిల్లాకు చెందిన ట్రాక్టర్ల యజమానులు వారి సహాయకులతో జుక్కల్ నియోజక వర్గానికి వందల కిలోమీటర్ల మేర రాష్ట్రాలు దాటుకుని వలస వచ్చారు. తమ గ్రామాల్లో సరైన పనులు లేని కారణంగా, వారి ట్రాక్టర్లకు పనులు దొరుకుతాయనే ఉద్దేశంతో పిల్లా పాపలను వదిలి జుక్కల్ నియోజక వర్గానికి వలస వచ్చారు. ఆయా గ్రామాల్లో రైతులు తమ చేలల్లో జొన్న కంకులను కోసిన తర్వాత వాటిని నూర్పిడి చేసేందుకు ట్రాక్టర్లు అవసరం ఉండటంతో వలస వచ్చిన వారు ఉదయం నుంచి సాయంత్రం వరకు జొన్న కంకులను నూర్పిడి చేస్తు న్నారు. పని ఏ ప్రాంతంలో ఉంటే అక్కడికి ట్రాక్టర్‌తో చేరుకుని అక్కడే నూర్పిడి చేసి ఆ ప్రాంతంలోనే వంట చేసుకుని అక్కడే నివాసం ఉంటున్నారు. జొన్న కంకులను నూర్పిడి చేసినందుకు గాను క్వింటా జొన్నలకు 150 రూపాయలు తీసుకుంటున్నారు. సుమారుగా రెండు నెలల పాటు జొన్న కంకులను నూర్పిడి చేయడం పూర్తి కాగానే తమ స్వగ్రామాలకు తిరిగి వెళ్తామని తెలిపారు.

సంవత్సరంలో మూడు సీజన్లలో ఇక్కడికి వలస రాక..

రాజస్థాన్‌కు చెందిన ట్రాక్టర్ యజమానులు జుక్కల్ నియోజక వర్గానికి మూడు పంటల సమయంలో వలస వస్తామని తెలిపారు. సోయా, కంది, జొన్న పంటలు చేతికి వచ్చిన సమయంలో ఈ ప్రాంతానికి వలస వస్తామని తెలిపారు. ప్రతీ సారి వలస వచ్చిన సమయంలో రెండు నెలల పాటు పనిచేసి అన్ని ఖర్చులు పోను సుమారు లక్ష రూపాయలు సంపాదించుకుని తిరుగు పయనమవుతామని తెలిపారు. సీజన్ ముగిసిన తర్వాత ట్రాక్టర్లను యంత్రాలను ఇక్కడే తెలిసిన వారి వద్ద ఉంచి మళ్ళీ సీజన్‌కు వస్తామని తెలిపారు. ప్రతీ రోజు కోసిన జొన్న కంకులు, కూలీలు అందుబాటులో ఉంటే 40 క్వింటాళ్ల వరకు నూర్పిడి చేస్తామని తెలిపారు. తాము తెలంగాణలో జొన్న పంట పండే ప్రాంతాలకు మాత్రమే వలస వస్తామని, గడిచిన 5 సంవత్సరాల కాలం నుంచి ఇక్కడికే వలస వస్తున్నామని తెలిపారు.

ఐదేళ్లుగా జుక్కల్‌కు వలస వస్తున్నా..

● నేత్రాం లక్ష్మణ్, ఘుడ్ గ్రామం..



రాజస్థాన్ రాష్ట్రం ఆల్వార్ జిల్లా లక్ష్మణ్ ఘుడ్ గ్రామానికి చెందిన నేను గత 5 సంవత్సరాలుగా జుక్కల్ ప్రాంతంకు సీజన్ పనుల కోసం వలస వస్తున్నాను. నాకు సంబంధించిన ట్రాక్టర్ ఉండటం చేత మా ప్రాంతంలో ఉపాధి లేక ఇక్కడికి వలస వస్తుంటాను. నెల నుంచి రెండు నెలల పాటు ఈ ప్రాంతంలోనే నుండి సీజన్‌ను బట్టి ఆయా పంటలను నూర్పిడి చేసి సీజన్ ముగియగానే రాజస్థాన్ తిరిగి వెళ్తా. అన్ని ఖర్చులు పోను సుమారుగా లక్ష వరకు సంపాదించుకుని వెళ్తాను.

మా గ్రామంలో పనులు లేక ఇక్కడికి వచ్చా..

● అంజద్ ఖాన్, సీఖ్రా గ్రామం..



మా గ్రామంలో పనులు లేక నేను గ్రామానికి చెందిన ఓ ట్రాక్టర్‌పై పనికి వచ్చాను. రెండు నెలల పాటు ఈ ప్రాంతంలోనే జొన్నలు నూర్పిడి చేసే పనులు చేస్తాం. పని దొరికిన ప్రాంతంలోనే ఉంటూ అక్కడే వంట చేసుకుని కాలం వెల్లదీస్తాం. మా యజమాని జొన్నలు నూర్పిడి చేసినందుకు క్వింటాలుకు 150 రూపాయలు తీసుకుని మాకు రూ.40 చెల్లిస్తారు. జొన్న నూర్పిడి అధికంగా జరిగితే కూలీ గిట్టు బాటు అవుతుంది, లేకుంటే కష్టంగా మారుతుంది. సంవత్సరంలో సోయా, కంది, జొన్న పంటను నూర్పిడి చేసే సమయంలో ఇక్కడికి వస్తాం.

అలంకార ప్రాయంగా డంపింగ్ యార్డు

● మండలంలో 11 గ్రామ పంచాయతీలో నిర్మాణం ● చెత్తను కాల్చేస్తున్న సిబ్బంది ● నిర్లక్ష్యం వహిస్తున్న సంబంధిత అధికారులు

జర దేఖో!!



డంపింగ్ యార్డు బయటే చెత్త

మెండోర, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): ప్రజల ఆరోగ్యంతో పాటు పంచాయతీలకు అదనపు ఆదాయం సమ కూర్చాలనే లక్ష్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో ఏర్పాటు చేసిన డంపింగ్‌యార్డులు అలంకార ప్రాయంగా దర్శనమిస్తున్నాయి. నిర్వహణను గాలికి వదిలివేయడంతో అవి నిరుపయోగంగా మారాయి. దీంతో ప్రజా ధనం వృథాగా మారింది. గ్రామ పంచాయతీ పారిశుధ్యం, సిబబంది తడి పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి డంపింగ్ యార్డుకు తరలించి కంపోస్టు ఎరువు తయారు చేయాల్సి ఉండగా ఎక్కడ కూడా అమలు కావడంలేదు. నిధులు లేక పారిశుధ్యం కార్మికుల కొరతతో లక్ష్యం నెరవేరడం లేదు. ఒక్కో షెడ్డు నిర్మాణానికి రూ.2.50లక్షలు ఖర్చు చేశారు. పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణ లోపంతో ఈ పథకం నీరు గారిపోయింది. సేంద్రీయ ఎరువు తయారు చేయడం కోసం గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డులు నిరుపయోగంగా మారాయి.

పర్యవేక్షణ ఎక్కడ!?

కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ పథకాన్ని తీసుకు వచ్చింది ఈ పథకం కింద తడిపొడి చెత్తను వేరు చేసి సేంద్రీయ ఎరువును తయారు చేయాలి. ఎరువును వేయడంతో పాటు హరిత హారం మొక్కలను రైతులకు విక్రయించి పంచాయతీ ఆధాయాన్ని సమకూర్చుకోవాలి. కాని అధికారుల పర్యవేక్షణ లోపంతో ఇది నీరు గారుతుంది. చెత్త సేకరణ వరకే సక్రమంగా సాగుతుండగా దానిని వేరు చేసి వ్యర్థాలను ఎరువు తయారు చేసే కార్యక్రమాన్ని చేట్టడం లేదు. డంపింగ్‌యార్డుల వద్ద చెత్త కాల్చివేతతో పొగ దుర్వాసన వస్తుంది. మెండోర శ్మశాన వాటిక వద్ద అధిక మొత్తంలో వేయడంతో అంత్యక్రియలకు వచ్చే వారికి దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

చెత్తను కాల్చేస్తున్న సిబ్బంది

ఇళ్ల నుంచి సేకరించిన చెత్తను ట్రాక్టర్ల ద్వారా తీసుకుపోయి డంపింగ్‌యార్డు పక్కనో వెనకలో డంప్ చేస్తున్నారు. తడిపొడి చెత్తను వేరు చేయకుండా కల్చేస్తున్నారు. కొన్ని గ్రామాల్లో రోడ్ల వెంట ఊరికి దగ్గరగా స్మశాన వాటిక దగ్గర చెత్తను వేసి కాల్చి వే యడంతో వాసన, పోగతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే విషయంపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చే సిన పట్టించుకోవడంలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం నుంచి ఆలోచనతో ఈ పథకం ప్రవేశపెట్టింది కాని ఈ పథకం పూ ర్తి స్థాయిలో విఫలం అవ్వడానికి కారణం గ్రామాలలో పంచా య తీ సిబ్బంది కొరత సిబ్బంది తక్కువగా ఉండడంతో పంచాయతీ కార్యదర్శులపై పనిభారం ఎక్కువగా పడుతుంది. ముఖ్యంగా చాలా చోట్ల నీటి వసతిలేదు. ఈ సమస్యల పరిష్కారానికి ఉన్నత అధి కారుల చొరవ చూపి చర్యలు చేపడితే ప్రభుత్వం అనుకున్న లక్ష్యానికి అనుగుణంగా చేరుకుంటుంది.

నిరుపయోగ డంపింగ్ యార్డులు వినియోగంలోకి తేవాలి..

● ముస్కు సంతోష్, వెల్కటూర్

గత ప్రభుత్వం లక్షల రూపాయలతో నిర్మించిన డంపింగ్ యార్డులు నిరుపయోగంగా మారాయి. కొన్ని చోట్ల డంపింగ్ యార్డులో యువత చెడు అలవాట్లకు పాల్పడుతున్నారు. అధికారు లు చొరవ తీసుకొని చెత్తను సేకరించిన తర్వాత తడిపొడి చెత్తను వేరు చేస్తే రైతులకు సేంద్రీయ ఎరువు ఎంతో ఉపయోగ పడుతుంది.

జీతాలు అందక పంచాయతీ కార్మికుల అవస్థలు

● రెండు నెలలుగా వేతనాలు రాక ఇబ్బందులు



మురుగు కాలువలు శుభ్రం చేస్తున్న పారిశుధ్య కార్మికులు

ఆర్మూర్‌రూరల్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): రెండు నెలలుగా వేతనాలు అందక జీపీ కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామ పంచాయితీలలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులు, అటెండర్‌లు, వాటర్‌మెన్‌లు, కారోబార్లకు వేతనాలు రాకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో కుటుంబ పోషణ భారంగా మారింది. ఆర్మూర్ పాత మండలంలో 18 గ్రామ పంచాయతీలలో 158మంది కార్మికులు (మల్టీ పర్పస్ వర్కర్లు) పనిచేస్తున్నారు. వీరికి ఇటీవల ప్రభుత్వమే నేరుగా వేతనాలు వేయడం ప్రారంభించింది, నెలకు రూ.9500 వేతనం అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఒకనెల మాత్రమే నేరుగా వేతనాలు అందజేసింది. అనంతరం రెండు నెలలుగా వేతనాల చెల్లింపులో జాప్యం జరుగుతోంది. పాలక వర్గాలు ఉన్న సమయంలో సర్పంచ్‌లు జీపీ సాధారణ నిధులు లేదా వారి సొంత డబ్బులను కార్మికులకు సమకూర్చేవారు. గతంలో కేంద్ర ప్రభుత్వం నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు అయ్యేవి. పాలకవర్గ సభ్యులు లేకపోవడంతో కేంద్రం నుంచి వచ్చే నిధులు నిలిచిపోయాయి.. ప్రతీ గ్రామ పంచాయితీకి లక్షల రూపా యలు ఆదాయం సమకూరేది. ఈ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడమే కాకుండా కార్మికుల వేతనాలను కూడా చెల్లించేవారు.

13 నెలలుగా గడ్డు పరిస్థితి ..

పాలక వర్గాల గడువు ముగిసిపోయి ప్రత్యేక అధికారుల పాలన 13 నెలలుగా కొనసాగుతుంది. కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు కాకపోవడంతో గ్రామ పంచాయతీలలో గడ్డు పరిస్థితి ఎదురవుతుంది. ఇంటి పన్నుల వసూల రూపంలో వచ్చిన ఆధాయంతో చిన్నచిన్న పనులు చేపట్టాల్సి వస్తుంది. దీనికి తోడు రాష్ట్ర ఆర్థిక సంఘ నిధులు కొంతకాలంగా రావడం లేదు. దీంతో గ్రామ పంచాయతీలలో కార్మికులకు వేతనాలు ఇవ్వడానికి నిధుల కొరత ఏర్పడుతుంది.

చిన్న గ్రామ పంచాయతీలకు తప్పని ఇబ్బందులు ..

చిన్న గ్రామపంచాయితీలలో నిధులు లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు, మేజర్ గ్రామ పంచాయితీలలో ఎంతోకొంత పన్నుల వసూల రూపంలో డబ్బులు సమకూరడంతో పారిశుధ్య కార్మికుల అవసరాలకు వేతనాలకు సంబంధించిన డబ్బులు అందజేస్తున్నారు. చిన్న జీపీలలో మాత్రం డబ్బులు లేక సిబ్బందికి, కార్మికులకు వేతనాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం వెను వెంటనే పంచాయితీ కార్మికుల వేతనాలు అందజేసి, తమకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని కార్మికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

వేధిస్తున్న సర్వేయర్ల కొరత

● పల్లెల్లో ఎక్కువైన గట్టు పంచాయితీలు ● పరిష్కారానికి నోచుకోని భూ సమస్యలు ● భూ యజమానుల ఇబ్బందులు ● దరఖాస్తుదారులకు నెలల తరబడి ఎదురు చూపులే ● భూమి ధరలు పెరగడమే కారణం

ఎల్లారెడ్డి, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో సర్వేయర్లు భూముల కొలతలు సమయానికి కొలవకపోవడంతో గట్టు పంచాయితీలు ఎక్కువయ్యాయి. భూమి కొలతల కోసం రైతులు మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మండల సర్వేయర్లు సమయానికి సర్వే చేయలేకపోవడంతో భూముల వద్ద గట్టు పంచాయతీలు నడుస్తున్నాయి. ఓ రైతు భూమి సర్వే కోసం జిల్లా సర్వేయర్ వద్ద ఫిబ్రవరి నెలలో డీడీ తీసి దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటి వరకు కొలవలేదు. శాశ్వత సర్వేలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రెండు, మూడేళ్లుగా ఇన్‌చార్జి సర్వేయర్లు కొనసాగుతుండటంతో కొలతలు పెండింగ్‌లో ఉన్నాయి. జిల్లాలోని 22 మండలాలు 526 గ్రామ పంచాయితీలు ఉండగా వీటి పరిధిలో 5,14,290 ఎకరాల వ్యవసాయ భూమి 3,16,650 రైతులు ఉన్నట్లు అధికారులు లెక్కలు చెబుతున్నాయి. వ్యవసాయ ఆధారిత జిల్లా కావడంతో ఇక్కడ భూముల ధర అమాంతం పెరిగాయి. దీంతో ఎకరం భూమి రూ.30 నుంచి 80 లక్షల వరకు పలుకుతోంది.

● ఇన్‌చార్జి సర్వేయర్లతో ఇబ్బందులు

మండల సర్వేయర్లు వారి మండలాలకు విధులు నిర్వహిస్తూ అదనంగా పక్క మండలాల అదనపు బాధ్యతలు కూడా అప్పగిస్తున్నారు. ఇన్‌చార్జి సర్వేయర్లతో రైతులు, భూ కొలతలు కాక ఇబ్బందులు పడుతున్నారు. కొంత మంది రైతులు ప్రైవేట్ సర్వేయర్‌తో వేల రూపాయలు ఖర్చు పెట్టి కొలతలు చేసుకుంటున్నారు. ఒక్కో రైతు మీ సేవలో చాలా సార్లు దరఖాస్తు చేసుకున్న భూమి కొలిచే నాథుడు లేకపోవడంతో గట్టు పంచాయితీలు పెరుగుతున్నాయి. గుంట, అరగుంట కోసం రైతులు గొడవలు పెట్టుకుంటున్నారు.

● పోలీస్‌స్టేషన్ మెట్లు ఎక్కుతున్న రైతులు

సర్వేయర్ లేకపోవడంతో రైతులు మధ్య గొడవలు పెరిగి పోలీస్ స్టేషన్ వరకు చేరుతున్నాయి. దీంతో భూముల పంచాయితీ పోలీసులకు తలనొప్పిగా మారింది. ఒక్కోసారి రెండు నుంచి మూడు మండలాల బాధ్యతలు ఉండటంతో పాటు కొలతలు అప్పగిస్తుండటంతో వారికి పని భారం ఎక్కువైంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మండలాలకు శాశ్వత సర్వేయర్లను నియమించాలని రైతులు కోరుతున్నారు.



ఎల్లారెడ్డి తహసీల్దార్ కార్యాలయం

● ప్రైవేట్ సర్వేయర్లను ఆశ్రయిస్తున్న రైతులు

రైతులు తమ భూమి సర్వే కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న సర్వేయర్లు రావడం ఆలస్యం కావడంతో ప్రైవేట్ సర్వేయర్లను ఆశ్రయిస్తున్నారు. అయితే ప్రభుత్వ సర్వేకు ప్రైవేట్ సర్వీస్ పొంతన కుదరక పోవడంతో ఇరు వర్గాల మధ్య వివాదాలు తలెత్తే అవకాశాలు లేకపోలేదు. ఇలాంటి సంఘటనలు ఆయా మండలాల్లో జరిగాయని పలువురు రైతులు తెలిపారు. రైతులు భూ సర్వేకు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోగా ఓ మండలానికి చెందిన సర్వేయర్ ఆన్‌లైన్ దరఖాస్తులను రిజెక్ట్ చేసినట్లు విశ్వసనీయ సమాచారం. అంతేకాకుండా ప్రైవేట్ సర్వేయర్లు చేసిన సర్వే పంచనామాలను ఓ సర్వేయర్ అధికారికంగా సర్టిఫై చేసి ఇస్తున్నట్లు అధికారిక వర్గాల్లోనే చర్చ జరుగుతోంది. ప్రభుత్వం సర్వేయర్ల కొరత తీర్చి భూ సమస్యలకు పరిష్కారం చూపాలని, అలాగే తప్పుడు నివేదికలు ఇచ్చే సర్వేయర్లపై చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు.

● అధికారులు స్పందించాలి

శాశ్వత సర్వేయర్లు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. భూ సమస్యను పెండింగ్‌లో ఉంటున్నాయి. ఒక్కో సర్వేయర్‌కు రెండు మండలాల బాధ్యతలు ఉండటంతో రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. శాశ్వత సర్వేయర్లను నియమించి రైతుల సమస్యలు తీర్చాలి.

\- సాయిలు, రైతు

● సర్వే జరగక చెక్ డ్యాం నిర్మాణంలో భూమి కోల్పోయాను

ఎల్లారెడ్డి మండలంలోని అడవి లింగాల శివారులో 326 సర్వే నంబర్‌లో నాకు 3.01 ఏకరాల భూమి ఉంది. మా భూమి పక్కన ఉన్న కల్యాణి వాగుపై చెక్ డాం నిర్మాణం వల్ల తమ భూమి కోల్పోతున్నామని అధికారులకు విన్నవించిన పట్టించుకోలేదు. దీంతో భూమి సర్వే కోసం గత సంవత్సరం ఫిబ్రవరి 24న జిల్లా సర్వేయర్ కార్యాలయంలో డీడీ కట్టి దరఖాస్తు చేశాను. ఎన్నిసార్లు కార్యాలయం చెట్టు తిరిగిన అధికారులు స్పందించలేదు. సర్వే నిర్వహించ లేదు. చెక్ డ్యాం నిర్మించడం వల్ల సర్వేయర్లు సమయానికి రాక పోవడంతో నా పట్టా భూమి సుమారు 18 గుంటల భూమి కోల్పోయాను. అధికారులు స్పందించి సర్వే నిర్వహించి తగిన న్యాయం చేయాలని కోరుతున్నా.

\-పి .సావిత్రి, రైతు

● సర్వే కోసం దరఖాస్తు చేసి ఐదు నెలలు అయింది

నాకు ఎల్లారెడ్డి పట్టణ శివారులో సర్వే నెంబర్ 1505, 1506, నా పొలం పక్కన ఉన్న రైతు నా పొలంలోకి జరిగి హద్దులు చేశారని, మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేశాను. స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లిన అధికారులు తమ భూమి సర్వే చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తమ భూమి సర్వే చేయించాలని కోరుతున్నారు.

\- సుధాకర్, రైతు, ఎల్లారెడ్డి

'మత్తు'లో యువత!

(5వ పేజీ తరువాయి)

అక్కడికక్కడే మృతిచెందాడు. ఇలా గాంధారిలో సదరు యువకుడితో పాటు కొందరు యువకులు గ్రూపుగా మారి గంజాయిని స్మగ్లింగ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. యువకులు మత్తుకోసం గంజాయికి అలవాటు పడుతున్నారు. ఒకరిని చూసి ఒకరు గంజాయి పీలుస్తు మత్తులో మునిగి తెలుతున్నారు.కామారెడ్డి పట్టణంలో యువత,విద్యార్థులే కాకుండా కొందరు కార్మికులు,అడ్డ లేబర్‌లు గంజాయి మత్తులో విచక్షణ లేకుండా రోడ్లపైనే స్పృహకోల్పోయి పడిపోతున్నారు.

గంజాయి విక్రయాల్లో కొత్త పుంతలు

గంజాయి దందాలో, విక్రయాల్లో స్మగ్లర్లు కొత్తమార్గాన్ని ఎంచుకుంటున్నట్లు తెలుస్తోంది. గతంలో కామారెడ్డి, గాంధారి గంజాయి విక్రయాలకు, సాగుకు అడ్డాగా ఉండేది. గాంధారిలో పంట పోలాల్లోనే కాకుండా ఆటవీ ప్రాంతాల్లో కొందరు స్మగ్లర్లు గంజాయిని సాగుచేసి ఇతర ప్రాంతాలకు తరలించేవారు. గంజాయిని సాగుచేసేవారిపై పోలీసులు, ఎక్సైజ్‌శాఖలు పీడీయాక్ట్ పెట్టి కొంత నిర్మూలించగలిగారు. అయితే గంజాయిని వైజాగ్, మహారాష్ట్ర లాంటి ప్రాంతాల నుంచి పోడిరూపంలో తీసుకువచ్చి పోట్లాలో విక్రయించేవారు. దీనిపై అధికార యంత్రాంగం నిఘాపెట్టడంతో వేరేదారులు ఎంచుకున్నట్లు తెలుస్తోంది. గంజాయి చాక్లెట్‌లాలిపాప్, లిక్విడ్,నూనెరూపంలో తీసుకువచ్చి విక్రయాలు జరుపుతున్నట్లు పోలీసుల తనిఖీల్లో బయటపడింది. గతంలో కామారెడ్డి పట్టణానికి చెందిన ఏడుగురు యువకులు ద్రవరూపంలో ఉన్న గంజాయి సేవిస్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. వారి వద్ద నుంచి నూనెరూపంలో చిన్నచిన్న డబ్బాలలో ఉన్న గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల దేవునిపల్లి పోలీసుస్టేషన్ పరిధిలో కొందరు యువకులు గంజాయి సేవిస్తుండగా పట్టుకుని కొందరిని అరెస్టుచేయగా మరికొందరికి కౌన్సిలింగ్ ఇచ్చి వదిలేశారు.

గంజాయి మత్తులో విచక్షణ కోల్పోతున్న యువత

యువత, మైనర్లను టార్గెట్ చేసుకుని సరాఫరా చేయించడం, వారిని మత్తులో దించడం చేస్తున్నారు. గతఏడాది కిందటివరకు పట్టణప్రాంతాల్లో కనిపించిన గంజాయి స్మోకింగ్ కల్చర్‌ఇప్పుడు గ్రామాలలో కనిపిస్తుండడంతో గ్రామీణులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కామారెడ్డి మండలంలోని ఆయా గ్రామాల శివారు ప్రాంతాలతో పాటు కామారెడ్డి పట్టణంలోని ఆయా వార్డుల శివారు ప్రాంతాల్లోకి గంజాయిని తీసుకువచ్చి యువత, మైనర్‌లకు అందిస్తున్నట్లు ఆయా ప్రాంతాల ప్రజలు పేర్కొంటున్నారు. గతంలో కామారెడ్డి పట్టణ కేంద్రంలో ఐదుగురు యువకులు గంజాయి, మద్యం మత్తులో మరో ఇద్దరు యువకులపై విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డారు.ఈ దాడిలో ఓ యు వకుడు మృతిచెందిన ఘటన కామారెడ్డిలో కలకలం రేపిన విషయం తెలిసిందే. గంజాయి కేసులో పట్టుబడుతున్న వారు ఎక్కువగా యువతే ఉండడం ఆందోళన కలిగిస్తోంది. సంవత్సర కాలంలో జిల్లాలో 31 గంజాయి కేసులు కాగా ఇందులో 23 మంది యువకులే ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో సుమారు 10.8 కిలోలగంజాయి పట్టుకున్నారు.వీటి విలువ రూ.15.18 లక్షలు ఉంటుంది. రూ2లక్షల విలువచేసే 20 గంజాయి మొక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

గంజాయి దందాపై మరింత నిఘా పెట్టాల్సిందే

గంజాయి స్మగ్లింగ్, స్మోకింగ్,మైనర్లకు అలవాటుచేస్తు వారి జీవితాలతో ఆడుకుంటున్నారనే సమాచారంతో పాటు ప్రభుత్వం సైతం గంజాయి,డ్రగ్స్‌ను ఉక్కుపాదంతో అణిచివేయాలని సూచించడంతో పోలీసులు గంజాయి ఆనవాళ్ల లేకుండా చేసేందుకు చర్యలు చేపట్టారు. మత్తును ఇచ్చే పానియాల తయారీపై సైతం దృష్టిసారించారు. గంజాయిని సప్లయ్ చేస్తున్నట్లుగాని, స్మోకింగ్ చేస్తున్నట్లు గాని ప్రజలు తమదృష్టికి వస్తే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచిస్తున్నారు. తల్లిదండ్రులు సైతం తమ పిల్లల ప్రవర్తనపై ఎప్పటికప్పుడు దృష్టిసారించాలని కోరుతున్నారు.

గాంధారిలో కారు భీభత్సం

(5వ పేజీ తరువాయి)

సుభాష్ తీవ్ర గాయాల పాలయ్యాడు. ప్రమాదం జరిగిన వెంటనే తోటి కానిస్టేబుళ్లు అక్కడికి చేరుకుని కారులో ఉన్న గాంధారికి చెందిన యువకుడు సందీప్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సందీప్ మద్యం, గంజాయి మత్తులో అతివేగంగా కారు నడపడంతోనే ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదానికి కారణమైన సందీప్.. గాంధారి శివారులోని ఓ రైస్‌మిల్లులో తన స్నేహితులతో కలిసి బుధవారం రాత్రంతా మద్యం, గంజాయి తాగి తెల్లవారు జామున ఇంటికి వెళ్ల క్రమంలో కారును అతి వేగంగా నడిపినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. కామారెడ్డి ప్రభుత్వాసుపత్రికి రవి మృతదేహన్ని తరలించగా.. తీవ్ర గాయాలైన సుభాష్‌కు చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ రాజేష్‌చంద్ర వెంటనే ఆసుపత్రికి చేరుకుని రవిమృతదేహన్ని పరిశీలించి నివాళ్లు అర్పించారు. మృతుడు కుటుంబ సభ్యులను ఓదార్చారు. కాగా.. గాంధారి మండల కేంద్రంలో కారుప్రమాదంతో కానిస్టేబుల్ రవి మృతికి కారణమైన సందీప్ గత కొద్దినెలల క్రితం మరో యువకుడి మరణానికి సైతం కారణమయ్యాడు. తన స్నేహితుడిని ద్విచక్ర వాహనంపై ఎక్కించుకుని రాష్ డ్రైవింగ్ చేయడంతో.. జరిగిన ప్రమాదంలో ఆ యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు.

ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌కు గుర్తుతెలియని వ్యక్తి తాళం

కామారెడ్డిటౌన్,మార్చి 20(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌కు గురువారం ఉదయం గుర్తుతెలియని వ్యక్తి తాళం వేయడం కలకలం రేపింది. సీసీకెమెరాలతో పాటు గెస్ట్‌హౌస్ భద్రతకు వాచ్‌మెన్ లేకపోవడంతో ఎవరు వచ్చి ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితి నెలకొంది. బుధవారం రాత్రి విద్యుత్‌శాఖకు చెందిన ఓ అధికారి గెస్ట్‌హౌస్‌లో బస చేశారు. ఉదయం 8గంటల ప్రాంతంలో సిబ్బంది వస్తే ఇబ్బంది కాకుండా ఉండేందుకు లోపల నుంచి గొళ్లెం పెట్టకుండా తాళం హాల్‌లో ఉన్న సోఫాపై పెట్టి స్నానం చేసేందుకు పై అంతస్తుకు వెళ్లాడు. అప్పుడే ఆ పరిసరాలలోనే ఉండే ఓ మతిస్థిమితం లేని వ్యక్తి లోపలికి వచ్చి తలుపులు దగ్గర వేసి బయటకు తాళం వేసి తాళం చెవి వెంట తీసుకెళ్లాడు. అయితే విద్యుత్ శాఖ అధికారి కిందకు వచ్చేసరికి ఎంతకు తలుపు రాకపోవడంతో విధులకు హజరయ్యే సిబ్బందికి తెలియజేశాడు. వారు బయట నుంచి తాళం ఉండడాన్ని గమనించి పగలగొట్టిందుకు ప్రయత్నించారు. రెండున్నర గంటల పాటు శ్రమించిన తర్వాత తాళం వెళ్లడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.ఏది ఏమైన ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో 24 గంటల పాటు సిబ్బంది ఉండేలా చూడడంతో పాటు సీసీ కెమెరాల ఏర్పాటుచేయాలనే వాదనలు వినిపిస్తున్నాయి.

పీఎం, సీఎం, నాయకుల చిత్రపటాలకు క్షీరాభిషేకం

కామారెడ్డిటౌన్, మార్చి20 (ఆంధ్రజ్యోతి): జిల్లాకేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు గల అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రధాని,సీఎం, ఎంఆర్‌పీఎస్ నాయకుల చిత్రపటాలకు జిల్లా ఎంపీఆర్‌పీఎస్‌నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాదిగ రాజకీయ పోరాటసమితి జిల్లా అధ్యక్షుడు చిట్యాల సాయన్న, రాష్ట్ర ఉపాధ్యాక్షుడు భాగయ్య మాట్లాడుతూ ఎస్సీవర్గికరణ చేసినందుకు ప్రధాని నరేంద్రమోదీ, సీఎంరేవంత్‌రెడ్డి, బీఎస్‌రమేష్, మందకృష్ణ మాదిగా చిత్రపటాలకు పాలాభిషేకంచేశామన్నారు. గత 30ఏళ్లుగా ఎస్సీవర్గీకరణ కోసం పోరాటం చేస్తున్నామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు బాలరాజు,గంగయ్య, శేఖర్, అశోక్,చంటి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు

లింగంపేట, మార్చి20 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఇంటర్ పరీక్షలు ప్రశాతంగా ముగిశాయి. గురువారం జిల్లాలో జనరల్ 6928మంది విద్యార్థులు పరీక్షలు రాయల్సి ఉండగా 6780మంది పరీక్షలు రాశారని జిల్లా ఇంటర్ విద్యాధికారి శేఖ్‌సలామ్ తెలిపారు. వోకేషనల్ విభాగంలో 1093మందికి 1042మంది పరీక్షలు రాశారని ఆయన తెలియయజేశారు. కెమిస్ట్రీ, కామర్స్, వోకేషనల్ సబ్జెక్టులలో మొత్తం 8021మందికి గాను 7822మంది పరీక్షలు రాశారని 199మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని ఆయన తెలిపారు. జిల్లాలో ఈ సారి ఎలాంటి మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని ఆయన తెలియజేశారు. లింగంపేటలో 227మందికి గాను 225మంది పరీక్షలు రాసినట్లు పరీక్షల సూపరింటెండెంట్ దుర్గయ్య, డిపార్ట్‌మెంటల్ అధికారి సంతోష్‌లు తెలిపారు. ఈనెల 5న ప్రారంభమైన పరీక్షలు నేటితో ముగిసాయి. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఈసారి ఇంటర్‌బోర్డు ప్రత్యేక ఏర్పాట్లను చేసింది. పరీక్ష కేంద్రాలలో సీసీ కెమరాలు ఏర్పాటు చేసి ఎలాంటి మాల్‌ప్రాక్టీస్‌కు తావులేకుండా జాగ్రత్తలు చేసింది. పరీక్ష హాలులోని ప్రతీ గదిలో గోడ గడియారాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులకు ఎప్పటికప్పుడు సమయం చూసుకునే వెసులుబాటు కల్పించింది. తప్పనిసరిగా డబుల్ డెస్కులను ఉండేలా సీఎస్‌లను ఆదేశించింది. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాటు చేసినట్లు జిల్లా ఇంటర్ విద్యాధికారి తెలియజేశారు. డెక్ సభ్యులు యఖీనొద్దీన్, ఇర్ఫానా, ఫ్లైయింగ్ స్క్వాడ్ శంకర్, సంతోష్‌రెడ్డిలతో పాటు ఇంటర్‌బోర్డు అధికారులు పరీక్షలను పకడ్బందిగా నిర్వహించారు.

మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలి

● ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు



మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే



మహిళల ఆత్మీయ సమ్మేళన సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఎల్లారెడ్డి, మార్చి20 (ఆంధ్రజ్యోతి): మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలని, ఆ దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకి ప్రాధాన్యత ఇస్తోందని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన మహిళలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా శక్తి, స్వయం ఉపాధి కోసం మహిళా సంఘాల ద్వారా రుణాలు అందజేస్తుందని సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని అన్నారు. రాజీవ్ యువవికాస్ పథకం ద్వారా నియోజకవర్గంలో ఎక్కువమందికి రుణాలు అందే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ మహిళాఅధ్యక్షురాలుఅరుణ, మూడు మండలాల మహిళలు, మూడు మండలాల మహిళా అధ్యక్షురాలు, మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాంరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, కుడుముల సత్యనారాయణ, మండల అధ్యక్షుడు సాయిబాబా, పట్టణ అధ్యక్షుడు వినోద్ గౌడ్, బుర్ర నారాయ గౌడ్, శ్రీధర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి సామెల్, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో భవన నిర్మాణ కార్మికుల కార్యాలయాన్ని ప్రారంభించారు.

మినీట్యాంక్ బండ్ నిర్మాణ పనుల పరిశీలన

ఎల్లారెడ్డి పెద్దచెరువు వద్ద నిర్మిస్తున్న మినీట్యాంక్ బండ్‌నిర్మాణ పనులను గురువారం ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు పరిశీలించారు. నిర్మాణ పనుల వివరాలను సంబంధితశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయనతోపాటు మండల అధ్యక్షుడు సాయిబాబా, మాజీ మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడు వినోద్‌గౌడ్, సంతోష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



కానిస్టేబుల్ రవి కుటుంబాన్ని ఓదార్చుతున్న ఎస్పీ

కానిస్టేబుల్ కుటుంబాన్ని ఓదార్చిన ఎస్పీ

కామారెడ్డిటౌన్, మార్చి20 (ఆంధ్రజ్యోతి): గాంధారి మండల కేంద్రంలో కారు ఢీకొనడంతో మృతిచెందిన వడ్ల రవికుమార్ మృతదేహన్ని గురువారం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురీ వద్ద ఎస్పీ రాజేష్ చంద్రపరిశీలించారు. ఆయన మృతదేహంపై పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. అనంతరం రవి కుటుంబసభ్యులను ఓదార్చారు. రవి కుటుంబానికి పోలీసుశాఖ అండగా నిలుస్తుందని తెలిపారు. అధికారిక లాంచనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తామని తెలిపారు. ఆసుపత్రి వద్ద కానిస్టేబుల్ రవి కుటుంబీకుల రోదనలు మిన్నంటాయి.

'సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి'

జుక్కల్, మార్చి20(ఆంధ్రజ్యోతి): జుక్కల్ నియోజకవర్గంలో ప్రతీ గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డి నిరుపేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమపథకాలు, అభివృద్ధి పనులపై వివరించాలని నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే తోటలక్ష్మీకాంతారావు తెలిపారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేసేలా అందరూ పనిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రమేష్‌దేశాయ్, సాయాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

టీఎన్‌ఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో మోడల్ ఎంసెట్‌పరీక్ష

కామారెడ్డిటౌన్,మార్చి 20(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో ఇంటర్ పూర్తిచేసుకున్న విద్యార్థులకు ఆదివారం 10 గంటలకు ఉచితమోడల్ ఎంసెట్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు టీఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బాలు తెలిపారు. ఇంజనీరింగ్, మెడిసిన్ ఎంట్రెన్స్‌పైన అవగాహన ఏర్పడడం కోసం ఈ పరీక్ష నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వివరాలకు 9492874006 నంబర్‌కు సంప్రదించాలని తెలిపారు.

కౌలాస్ వాగులో పడి ఒకరి మృతి

బిచ్కుంద, మార్చి20(ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దతక్కడపల్లి శివారులో గల కౌలాస్ వాగు నీటిలో పడి ఒకరు మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. గ్రామానికి చెందిన హనుమండ్లు (40) ఈనెల 18న చేపలు పట్టెందుకు వెళ్లి ఇంటికి రాకపోవడంతో వాగు వద్దకు వెళ్లిచూశారు.అతని ఆచూకి తెలియకపోవడంతో చుట్టుపక్కల వెతికారు. గురువారం ఉదయం నీటిలో శవమై కనిపించగా మృతుని కుటుంబీకులు గుర్తించారు. మృతుని కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నామని పోలీసులు తెలిపారు.

తిమ్మాపూర్‌లో మొక్కల దగ్ధం

బీర్కూర్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): బీర్కూర్ మండల తిమ్మాపూర్ గ్రామ సమీపంలోని తెలంగాణ తిరుమల దేవస్థానం పరిధిలోని గుట్టలకు బుధవారం రాత్రి నిప్పంటుకుంది. ఈ ఘటనలో హరితహారం కార్యక్రమంలో గుట్టలపై నాటిన సుమారు 5వేల మొక్కలు అగ్నికి ఆహుతి అయ్యాయి. గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో గుట్టలపై మంటలు చెలరేగాయి. బీర్కూర్, మల్లాపూర్ గ్రామపరిధిలోని గుట్టలకు మంటలు వ్యాపించాయి. పచ్చనిచెట్లు, మొక్కలు దగ్ధమయ్యాయి.

బీమా చెక్కు పంపిణీ

గాంధారి, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): గాంధారి పీఏసీఎస్‌లో పంట రుణ ంతీసుకున్న రైతుబద్దం సాయిరెడ్డి కుటుంబానికి భీమా చెక్కును డీసీసీబీ డైరెక్టర్ సాయికుమార్ అందించారు. సాయిరెడ్డి కొన్నిరోజుల క్రితం మరణించగా జేపీఏ భీమా ఉన్నందున అతని భార్యకు చెక్కును అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ సాయిలు, వైస్‌చైర్మన్ ఉద్దల్‌సింగ్, డైరెక్టర్‌లు సంతోష్, గణపతి తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

మద్నూర్, మార్చి20 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని గురుకుల విద్యాలయం జూనియర్ కళాశాల విద్యార్థులు జిల్లాస్థాయిలో జరిగిన అథ్లెటిక్స్‌లో ప్రతిభ చూపారని ప్రిన్సిపాల్ నందాల గంగాకిషోర్ తెలిపారు. అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్, కామారెడ్డి జిల్లా అథ్లెటి క్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డా.ఎం. జైపాల్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి డాకే.పి. అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి అథ్లెటిక్స్‌లో పోటీలను కామారెడ్డిలోని ఇందిరాగాంధీ క్రీడాస్టేడియంలో నిర్వహించారు. మద్నూరు తెలంగాణ గురుకు ల విద్యాలయము జూనియర్ కళాశాలకు చెందిన 400 మీటర్ల పరుగు పందెంలో గోతి జగదీశ్ (ప్రథమ), టి.జవహర్‌సింగ్ (ద్వితీయ), పి.విష్ణు (తృతీయ), 100 మీటర్ల పరుగు పందెంలో ఎం.గణేశ్ (ప్రథమ), బి.బాలకృష్ణ (ద్వితీయ), జావిలింగ్ త్రో పోటీలో సి.హెచ్ విష్ణు (ద్వితీయ), బి.రామకృష్ణ (తృ తీయ) జిల్లాస్థాయి అథ్లెటిక్స్‌లలో ప్రతిభను చూపారని తెలిపారు. అలాగే రాష్ట్రస్థాయికి 400 మీటర్ల పరుగు పందెంలో జి.జగదీశ్ (8వ తరగతి), 100 మీటర్ల పరుగు పందెంలో గణేశ్ (9వ తరగతి) రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు.

వృద్ధాశ్రమ నిర్వహణ కోసం దరఖాస్తుల ఆహ్వానం

కామారెడ్డిటౌన్, మార్చి20 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని ఇల్చిపూర్ శివారులో నూతనంగా నిర్మిస్తున్న భవనంలో వృద్ధాశ్రమ నిర్వహణ కోసం దరఖాస్తుల ఆహ్వానిస్తున్నామని ఐసీడీఎస్‌పీడీ ప్రమీల తెలిపారు. 25 పడకల ప్రభుత్వ వృద్ధుల వసతి గృహం నిర్వహణ, సేవలు అందించడానికి స్వచ్ఛంద సంస్థల సహ భాగస్వామ్యంకోసం ఆసక్తి గల ఆర్థిక పరిపుష్టి కలిగి నిర్వహణలో 30శాతం నిధులు భరించే శక్తి ఉండాలని తెలిపారు. దరఖాస్తులను పూర్తివివరాలతో వచ్చే నెల 04 వరకు జిల్లా సంక్షేమాధికారి కార్యాలయంలో అందించాలని తెలిపారు.

ఎస్సెస్సీ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

నాగిరెడ్డిపేట, మార్చి20 (ఆంధ్రజ్యోతి): శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న 10వ తరగతి పరీక్షల కోసం మండల కేంద్రంలోని రెండు పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు స్థానిక ఎంఈవో భాస్కర్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో, జిల్లా పరిషత్ హై స్కూల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు రెండు పరీక్ష కేంద్రాలలో 380 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు ఆయన తెలిపారు. మోడల్ స్కూల్ పరీక్ష కేంద్రంలో 169 మంది పరీక్షలు రాయనుండగా ఎగ్జామ్ చీఫ్ సూపరింటెండెంట్‌గా సముద్రాల వెంకటేశం, డిపార్టుమెంట్ అధికారిగా శివ నరసింహారావు, జిల్లా పరిషత్ హైస్కూల్ పరీక్ష కేంద్రంలో 211 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు చీఫ్ సూఎరింటెండెంట్‌గా రమేష్, డిపార్టుమెంట్ అధికారిగా మహేందర్ రెడ్డిలను నియమించినట్లు తెలిపారు.

లింగంపేట: లింగంపేట మండలంలో పదవ తరగి పరీక్షలకు ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఎంఈవో శౌకత్‌అలీ తెలిపారు. మండలంలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలియజేశారు. మండలంలో మొత్తం 17 ఉన్నత పాఠశాలలు ఉండగా వాటిలో మోతె పాఠశాల విద్యార్థులు కనకల్ పరీక్ష కేంద్రంలోను, శెట్పల్లిసంగారెడ్డి పాఠశాల విద్యార్థులు గోపాల్‌పేటలోను పరీక్షలు రాస్తారని మిగిలిన 15 పాఠశాలలకు చెందిన విద్యార్థులు లింగంపేటలోని బాలుర ఉన్నత పాఠశాల, మైనార్టీ గురుకుల పాఠశాలల్లో పరీక్షలు రాస్తారని ఆయన తెలియజేశారు. బాలుర ఉన్నత పాఠశాలలో 270మంది విద్యార్థులు, మైనార్టీ గురుకుల పాఠశాలలో 220మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు.

పరీక్ష హాలుకు విద్యార్థులు అరగంట ముందే చేరుకోవాలి: ఎంఈవో

పెద్దకొడప్‌గల్, మార్చి20 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు పరీక్ష హాలుకు అరగంట ముందే చేరుకోవాలని ఎంఈవో ప్రవీణ్‌కుమార్ అన్నారు. పది పరీక్ష ప్రారంభం సందర్భంగా ఎంఈవో గురువారం మాట్లాడారు. పెద్దకొడప్‌గల్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో 254 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి 12.30 గంటల వరకు నిర్వహిస్తామని, పరీక్షలకు అరగంట ముందే పరీక్ష కేంద్రానికి అనుమతిస్తామని చెప్పారు. 9.35 తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్ష హాల్‌లోకి అనుమతించబోమని అన్నారు. విద్యార్థులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు.

పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలి

భిక్కనూరు, మార్చి 20(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని పరీక్ష సెంటర్‌లలో పరీక్షలు రాసే విద్యార్థులకు సరైన సౌకర్యాలు కల్పించాలని భిక్కనూరు ఎంఈవోకు టీజీవీపీ నాయకులు గురువారం వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు గంధం సంజయ్ మాట్లాడుతూ మండల కేంద్రంలో 642 మంది విద్యార్థులు నాలుగు సెంటర్లలో పరీక్షలు రాస్తున్నారని వారికి ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజీవీపీ నాయకులు సమీర్‌ఖాన్, యోగేష్, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

ఎల్లారెడ్డి, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల గ్రామంలో గురువారం 5లక్షల ఉపాధిహామీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను గ్రామ మాజీ సర్పంచ్ గంట సాయిలు, సంతోష్‌కుమార్‌లు ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యామ రాజయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌టీఐ దరఖాస్తుకు సమాధానం ఇవ్వడం లేదని..

మహిళ ఆత్మహత్యాయత్నం

● కామారెడ్డిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఘటన



పురుగుల మందు డబ్బాను లాకుంటున్న కానిస్టేబుల్

కామారెడ్డిటౌన్, మార్చి20 (ఆంధ్రజ్యోతి): సమాచార హక్కు చట్టం కింద ఇచ్చిన దరఖాస్తుకు వైద్యాధికారులు సమాధానం ఇవ్వడం లేదంటూ కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఓ మహిళ పురుగుల మందుతో వచ్చి ఆత్మహ త్యకు యత్నించిన ఘటన గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. తాడ్వాయి మండలం చిట్యాల గ్రామానికి చెందిన పులి ప్రభాకర్ తన భార్య స్వప్నను 2022లో కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ చేయించగా వైద్యులు సర్జరీ చేసి ప్రసవం చేశారు. ఆ సమయంలో కుట్లు సరిగ్గా వేయక పోవడంతో స్వప్నకు ఇన్‌ఫెక్షన్ అయింది. డాక్టర్లు నిర్లక్ష్యం వహించి ఆపరేషన్ సరిగా చేయలేదని, అందువల్ల ఆపరేషన్ చేసిన వైద్యుడి వివరాలు ఇవ్వాలని సదరు మహిళ ఆర్‌టీఐ ద్వారా దరఖాస్తు చేసుకుంది. అయితే నెలలు గడు స్తున్నా అధికారులకు సమాచారం ఇవ్వడం లేదని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేస్తూ గురువారం భర్తతో కలిసి కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చింది. ఆ తర్వాత ఆసుపత్రి ఆవరణలోనే పురుగుల మందు తాగేందుకు యత్నించింది. ఆ సమయంలో ప్రభాకర్, స్వప్నల వద్ద ఉన్న పురుగుల మందుల డబ్బాను అవుట్‌పోస్టులో ఉండే కానిస్టేబుల్ లక్ష్మణ్ లాక్కుని వారికి కౌన్సెలింగ్ ఇచ్చి అక్కడి నుంచి పంపించేశారు.

నిరుద్యోగ మహిళలకు కుట్టుమిషన్ల అందజేత

పిట్లం, మార్చి20 (ఆంధ్ర జ్యోతి): మహిళా సాధికారితే లక్ష్యంగా మహిళలను అన్నిరంగాల్లో ముందుండాలని, ఆ దిశగా రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ఆడబిడ్డలకు అం డగా ఉంటూ ప్రోత్సహిస్తోం దని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావ్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎస్సీ కార్పొరే షన్ వారి సౌజన్యంతో ఎస్సీ నిరుద్యోగ మహిళలకు ఎమ్మెల్యే చెతుల మీదుగా ఉచితంగా కుట్టుమిషన్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా వారి కాళ్లపై నిలబడెలా, ఆర్థికంగా బలపడేలా వ్యాపారరంగాల్లో నిలదొక్కుకునెలా స్వయం సహాయక మహిళా సంఘాలను బలోపేతం చేస్తున్నామని అన్నారు. అనంతరం హస్నాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. పిట్లంలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మనోజ్‌కుమార్, వైస్‌చైర్మన్ కృష్ణారెడ్డి, విండో చైర్మన్ శపథంరెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ పీడీ దయానంద్, తహసీల్దార్ రాజనరేందర్ గౌడ్, ఎంపీడీవో కమలాకర్, నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా..

బిచ్కుంద: నియోజకవర్గ అభివృద్ధేధ్యేయంగా పనిచేస్తానని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జాతీయ ఉపాధిహామీ కింద మంజూరైనరోడ్డుపనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున్ అప్ప, పీసీసీ డెలిగేట్ విఠల్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు గంగాధర్, వెంకటరామిరెడ్డి, నాగనాథ్, నౌషానాయక్ తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Kamareddy Branch, Dist. Kamareddy agreed to accord Loan to Ramagalla Dinesh S/o Ramagalla Pochaiah, Age 30 Yrs Occ:Business, R/o H.No5-37/1, Baswapur (V), Bhiknoor (M) Kamareddy (Dist) mortgage of the schedule refered plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within (07) days of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice

SCHEDULE OF THE PROPERTY

The open place bearing G.P.No.3-142/7/1 admeasuring North to South East side 39' Feet, West side 39' Feet, East to West: North side 39' Feet, South side 39' Feet. Total Area of Plot is 1521 Sq. Feet, = 169 Sq. Yards situated at Baswapoor Village of Bhiknoor Mandal Kamareddy Dist. Within the limits of G.P. Baswapoor M.P. Bhiknoor Regn. Sub-Dist: Domakonda, Z.P.& Regn. Dist: Nizamabad.

Boundaries as follows

North : G.P.Road, **South :** Lane (5' Feet Wide) & Open Plot of B.Agamaiah, **East :** Lane (5' Feet Wide) & House of Katike Sreenu, **West :** Road (9 Feet Wide)

Sd/- R. Jagadishwer Rao
B.Com, LLB.,Advocate,
H.No. 6-2-67, Subhash Nagar,
Nizamabad, Ph: 9848094409

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Kamareddy Branch, Dist. Kamareddy agreed to accord Loan to Sabbani Naresh S/o Sabbani Laxminarayana, Age 38 Yrs Occ:Business, R/o H.No.7-7, Nizampet (V&M), Medak (Dist) mortgage of the schedule refered plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within (07) days of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice

SCHEDULE OF THE PROPERTY

The open place comprised under Sy No.187/e/1/2, 187/e/4, 187/e/1/1 & 187/e/3 and VLT No.320679500047 admeasuring 365 Sq.Yards equal to 305.20 Sq.Meters situated Nandigama Village of Nizampeta (M), Medak District, within the limits of Gram Panchayat Nandigama village under the jurisdiction of Regn.Sub Dist Ramayampet Dist.Registration Medak

Boundaries as follows

East : Open place of Amuda Raju, **West :** Open place of others, **North :** 20 fees wide Road, **South :** Siddipeta Road

Sd/- R. Jagadishwer Rao
B.Com, LLB.,Advocate,
H.No. 6-2-67, Subhash Nagar,
Nizamabad, Ph: 9848094409

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Kamareddy Branch, Dist. Kamareddy agreed to accord Loan to Golla Kashiram S/o Mallaiah, Age 43 Yrs, Occ:Business, R/o H.No.3-3, Lingampally (Khurd), Lingampet (M), Kamareddy (Dist) (Borrower) mortgage of the schedule referred property of Golla Sulochana W/o. Golla Kashiram (Co-Borrower / Property holder). The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within (7) days of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property .Hence this notice

SCHEDULE OF THE PROPERTY - A (Doct No.1788/2020)

The RCC Roofed Building bearing G.P.No.3-63, consisting Ground, First and Second Floor constructed in Sy No.583/1/A/1 admeasuring North to South 65'-0", East to West 25'-0" fts, total 1625 Sq.Fts equal to 180.55 Sq.yds or say 150.96 Sq.Mtrs (Out of total Extent Ac.3.00 gts), Out of which Total RCC Plinth area 3324.0 Sq.fts situated at Lingampally (Khurd) Village of Lingampet Mandal Kamareddy District, within the limits of Gram Panchayat Lingampally (Khurd) Under the Regn.Sub District Yellareddy and Registration District Nizamabad.

Bounded as below : North: 100' Wide Road **South:** Land of Golla Kashiram, **East:** Land of Golla Kashiram, **West :** Land of Golla Kashiram

SCHEDULE OF THE PROPERTY - B (Doct No.1790/2020)

The RCC Roofed Building bearing G.P.No.3-63/1, consisting Ground, First and Second Floor constructed in Sy No.583/1/A/1 admeasuring North to South 65'-0", East to West 40'-0" fts, total 2600 Sq.Fts equal to 288.88 Sq.yds or say 241.54 Sq.Mtrs (Out of total Extent Ac.3.00 gts), Out of which Total RCC Plinth area 5461.2 Sq.fts situated at Lingampally (Khurd) Village of Lingampet Mandal Kamareddy District, within the limits of Gram Panchayat Lingampally (Khurd) Under the Regn.Sub District Yellareddy and Registration District Nizamabad.

Bounded as below : North: 100' Wide Road **South:** Land of Golla Kashiram, **East:** Land of Golla Kashiram, **West :** Land of Golla Kashiram

SCHEDULE OF THE PROPERTY - C (Doct No.1791/2020)

The RCC Roofed Building bearing G.P.No.3-63/2, consisting Ground, First and Second Floor constructed in Sy No.583/1/A/1 admeasuring North to South 65'-0", East to West 40'-0" fts, total 2600 Sq.Fts equal to 288.88 Sq.yds or say 241.54 Sq.Mtrs (Out of total Extent Ac.3.00 gts), Out of which Total RCC Plinth area 5461.2 Sq.fts situated at Lingampally (Khurd) Village of Lingampet Mandal Kamareddy District, within the limits of Gram Panchayat Lingampally (Khurd) Under the Regn.Sub District Yellareddy and Registration District Nizamabad.

Bounded as below : North: 100' Wide Road **South:** Land of Golla Kashiram, **East:** Land of Golla Kashiram, **West :** Land of Golla Kashiram

SCHEDULE OF THE PROPERTY - D (Doct No.1792/2020)

The RCC Roofed Building bearing G.P.No.3-63/3, consisting Ground, First and Second Floor constructed in Sy No.583/1/A/1 admeasuring North to South 65'-0", East to West 40'-0" fts, total 2600 Sq.Fts equal to 288.88 Sq.yds or say 241.54 Sq.Mtrs (Out of total Extent Ac.3.00 gts), Out of which Total RCC Plinth area 5461.2 Sq.fts situated at Lingampally (Khurd) Village of Lingampet Mandal Kamareddy District, within the limits of Gram Panchayat Lingampally (Khurd) Under the Regn.Sub District Yellareddy and Registration District Nizamabad.

Bounded as below : North: 100' Wide Road **South:** Land of Golla Kashiram, **East:** Land of Golla Kashiram, **West :** Land of Golla Kashiram

SCHEDULE OF THE PROPERTY - E (Doct No.1793/2020)

The RCC Roofed Building bearing G.P.No.3-63/4, consisting Ground, First and Second Floor constructed in Sy No.583/1/A/1 admeasuring North to South 65'-0", East to West 40'-0" fts, total 2600 Sq.Fts equal to 288.88 Sq.yds or say 241.54 Sq.Mtrs (Out of total Extent Ac.3.00 gts), Out of which Total RCC Plinth area 5461.2 Sq.fts situated at Lingampally (Khurd) Village of Lingampet Mandal Kamareddy District, within the limits of Gram Panchayat Lingampally (Khurd) Under the Regn.Sub District Yellareddy and Registration District Nizamabad.

Bounded as below : North: 100' Wide Road **South:** Land of Golla Kashiram, **East:** Land of Golla Kashiram, **West :** Land of Golla Kashiram

Sd/- R. Jagadishwer Rao B.Com, LLB.,Advocate,
H.No. 6-2-67, Subhash Nagar, Nizamabad, Ph: 9848094409

ప్రమాదవశాత్తు చెరువులో పడి మహిళ మృతి

బీర్కూర్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన మాదారి గంగమణి (32) తిమ్మాపూర్ గ్రామ సమీపంలోని అంకుస్‌ఖాన్ చెరువులో ప్రమాదవశాత్తు కాలు జారి పడి మృతి చెందింది. పోలీసుల వివరాలు ప్రకారం.. ఈనెల 18న గంగామణి చెప్పులు కొనేందుకు ఇంట్లో చెప్పి బయటకు వెళ్లింది. రాత్రి అయినా ఇంటికి తిరిగిరాలేదు. దీంతో కుటుంబ సభ్యులు 19న పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో గురువారం చెరువులో మహిళా మృతదేహం తేలుతూ కనపడడం స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. గంగమణి మృతదేహంగా కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. అక్కడికి చేరుకున్న కుటుంబీకులు గంగమణి మృతదేహంగా గుర్తించారు. దీంతో పంచనామా నిర్వహించి, మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. గంగమణి బహిర్భూమికి వెళ్లి కాలకృత్యాలు తీర్చుకునే క్రమంలో ప్రమాదవశాత్తూ కాలు జారిచెరువులో పడిమృతి చెందిందని పోలీసులు తెలిపారు. మృతురాలికి భర్త, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

అనుమానాస్పద స్థితిలో ఒకరి మృతి

జుక్కల్, మార్చి 20 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కౌలాస్ గ్రామంలో ఒకరు అనుమానాస్పద స్థితిలో మృతిచెందినట్లు ఎస్సై భువనేశ్వర్ తెలిపారు. బుధవారం రాత్రి గ్రామానికి చెందిన భూమయ్యకు అతని కుమారులకు గొడవజరగింది. భూమయ్య శరీరంపై అక్కడకక్కడ రక్తం మరకలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కుటుంబీకులు ఇచ్చిన పిర్యాదు ఆధారంగా అనుమానస్పద మృతిగా కేసు నమోదుచేసుకుని దర్యాప్తుచేస్తున్నామని ఎస్సై తెలిపారు.